teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 253 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 17 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక ప్రకటించిన కేంద్రం



### ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

న్యూ ఢిల్లీ, జనవరి 16 (తీన్మార్ న్యూస్): కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. గురువారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర కేబినెట్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక ప్రకటించింది. ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్

మిగతా 2 లో




# టోల్ పన్నుకు కొత్త ప్రణాళికలు

## ఇకపై ఆగి టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు

**టోల్ పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొత్త ప్రణాళికలు రూపొందిస్తోంది. దీని తరువాత ప్రజలు ఆగి టోల్ చెల్లించాల్సిన అవసరం ఉండదు. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఈ సమాచారం ఇచ్చారు. ఇప్పుడు ప్రైవేట్ వాహనాలకు కూడా పాస్‌లు జారీ చేయనున్నట్లు గడ్కరీ తెలిపారు.**



న్యూ ఢిల్లీ, జనవరి 16 (తీన్మార్ న్యూస్): జాతీయ రహదారులపై ప్రైవేట్ వాహనాలకు నెలవారీ, వార్షిక టోల్ పాస్‌లను ప్రభుత్వం పరిశీలిస్తోంది. జాతీయ రహదారులపై మొత్తం సేకరణలో ప్రైవేట్ వాహనాల వాటా 26 శాతం మాత్రమే అని గడ్కరీ అన్నారు. ఇటీవలే బారియర్ లెస్ టోలింగ్ పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టోల్ ఆదాయంలో 74 శాతం వాణిజ్య వాహనాల నుండే వస్తుందని అన్నారు. ప్రైవేట్ వాహనాలకు నెలవారీ లేదా వార్షిక పాస్‌లను ప్రవేశపెట్టడాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాల వాటా 26శాతం మాత్రమే మొత్తం టోల్

మిగతా 2 లో

## నీట్ యూజీ పరీక్షల నిర్వహణపై ఎన్టీఏ సంచలన నిర్ణయం

### ఈ ఏడాది పెన్ పేపర్ పద్ధతిలో పరీక్షను కండక్ట్ చేస్తాం




**నీట్ యూజీ పరీక్షల నిర్వహణ పై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది (2025) పరీక్షను పెన్ పేపర్ పద్ధతిలో కండక్ట్ చేస్తామని ప్రకటించింది. నేషనల్ మెడికల్ కమిషన్ ఖరారు చేసిన మార్గదర్శకాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.**

న్యూ ఢిల్లీ, తీన్మార్ న్యూస్): ఈ క్రమంలో పరీక్షను ఒకే రోజు ఒకే షిఫ్టులో నిర్వహిస్తామని తెలిపింది. 2019 నుంచి నీట్(యూజీ) పరీక్షను ఎన్టీయే నిర్వహిస్తోంది. నీట్ (యూజీ) ఫలితాల ఆధారంగా నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి కింద బీహెచ్ఎంసీ కోర్సు అడ్మిషన్లు నిర్వహిస్తారు. దీంతోపాటు ఆర్మ్‌డ్ మెడికల్ సర్వీస్ హాస్పిటల్స్‌లో బీఎస్సీ నర్సింగ్ కోర్సు అడ్మిషన్లకు నీట్ (యూజీ) క్వాలిఫై కావాల్సి ఉంటుంది. నాలుగేండ్ల బీఎస్సీ నర్సింగ్ కోర్సుకు కూడా నీట్ (యూజీ) కోర్సులో అర్హత సాధించాల్సి ఉంటుందని ఎన్టీఏ తెలిపింది. గత ఏడాది ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీకైనట్లు వార్తలొచ్చిన విషయం తెలిసిందే.



## ఇక ఫోన్ చేస్తే కనిపించేది నెంబర్ కాదు..

# మీరు, మీ వివరాలు

### టెలికాం కంపెనీలకు ఆదేశాలు జారీ చేయనున్న కేంద్రం

న్యూ ఢిల్లీ, జనవరి 16 (తీన్మార్ న్యూస్): ఫోన్ లేని వాళ్లు ఎవరూ లేరు కదా ఇప్పటి వరకు ఓ లెక్క, ఇక నుంచి మరో లెక్క కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నంది. ఇక నుంచి మీరు ఫోన్ చేస్తే కనిపించేది నెంబర్ కాదు. మీరు, మీ వివరాలు. అవును ఈ దిశగా టెలికాం కంపెనీలు

మిగతా 2 లో

## ఉద్యోగ సంఘాల ప్రతినిధుల విషయంలో కీలక నిర్ణయం

### అదర్ డ్యూటీ (ఓడీ) సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

### ఈ మేరకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ జీవో విడుదల

హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం జనరల్ అడ్మినిస్ట్రేషన్ (సర్వీస్ వెల్ఫేర్) డిపార్ట్‌మెంట్ జీవో విడుదల చేసింది. రాష్ట్రంలోని వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు 'అదర్ డ్యూటీ' (ఓడీ) సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఓడీ పొందిన సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు విధులకు హాజరు కావాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక సెలవులు

మిగతా 2 లో

## అధికారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి

### కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి సీతక్క



హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని అన్నారు. అధికారుల మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. గురువారం తెలంగాణ సచివాలయంలో

మిగతా 2 లో

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు రెండు గ్యారెంటీలు

### ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- రూ. 500 కే సిలిండర్, 300 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు
- కేజ్రీవాల్, మోదీ ఇద్దరూ ఒక్కటే
- ఢిల్లీ రావాలంటే భయపడే పరిస్థితి
- 3 సార్లు గెలిచినా ఢిల్లీని అభివృద్ధి చేయలేదు
- తెలంగాణలో 21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశాం
- ఏడాదిలో 55,140 సర్కారు ఉద్యోగాలు ఇచ్చినం
- మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







02

## నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

అన్ని బీసీ స్టడీ సర్కిల్లలో ఫిబ్రవరి 15 నుంచి శిక్షణలు

## ప్రతి గ్రామంలో ఫ్లెక్సీల ఏర్పాటుకు సర్కార్ ప్లాన్

### సంక్షేమ పథకాల్లో వెల్లడించనున్న లబ్ధిదారుల వివరాలు

హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసేలా ప్లాన్ చేస్తున్నది. ఆ ఫ్లెక్సీలపై వివిధ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల వివరాలను అందులో వెల్లడించనున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ




## ఏడు గంటల పాటు సుదీర్ఘ విచారణలో కేటీఆర్

### విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై మరో కేసు నమోదు



హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): ఫార్ములా ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను గురువారం ఈడీ కార్యాలయంలో దాదాపు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. ఉదయం 10.30 గంటలకు ఈడీ కార్యాయంకు చేరుకున్న కేటీఆర్‌ను విచారణ బృందం

మిగతా 2 లో



### మంత్రి కొండా విజ్ఞప్తులకు స్పందించిన

## కేంద్ర అటవీ శాఖ మంత్రి

న్యూ ఢిల్లీ, జనవరి 16 (తీన్మార్ న్యూస్): అటవీ శాఖకి సంబంధించిన అంశాల్లో మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తులకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని రహదారుల అనుమతులు, అర్బన్ ఫారెస్ట్రీ, రాష్ట్రంలోని

మిగతా 2 లో




02

## పార్టీ మారిన పది మందిపై వేటు వేయండి

ఏడుగురిపై రిట్ పిటిషన్, ముగ్గురిపై ఎస్ఎల్పీ హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలైనా స్పీకర్ నిర్ణయం..?

# టోల్ పన్నుకు కొత్త ప్రణాళికలు




మొదటి పేజీ తరువాయి
వసూళ్లలో ప్రైవేట్ వాహనాల వాటా కేవలం 26 శాతం మాత్రమేనని, అందువల్ల ప్రభుత్వానికి ఎటువంటి నష్టం జరగదని ఆయన అన్నారు. ఇది ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, హైవేలలో ప్రయాణించిన దూరం ఆధారంగా ఛార్జ్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ రహదారులపై ప్రారంభంలో ఫాస్ట్‌ట్యాగ్‌తో పాటు అదనపు ఫీచర్ సజావుగా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను అమలు చేయాలని రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని గడ్కరీ తెలిపారు. ప్రస్తుత టోల్ వసూలు వ్యవస్థ కంటే గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థ మెరుగ్గా ఉంటుందని ఆయన అన్నారు. గత ఏడాది జూలైలో కర్ణాటకలోని జాతీయ రహదారి (%చీ=%)-275 లోని బెంగళూరు-మైసూరు విభాగంలో, హర్యానాలోని %చీ=%-709 లోని పానిపట్-హిసార్ విభాగంలో జీఎన్ఎస్ఎస్ ఆధారిత వినియోగదారునికి సంబంధించి పైలట్ అధ్యయనం నిర్వహించినట్లు గడ్కరీ చెప్పారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో టోల్ ప్లాజాల వద్ద వాహనాల సగటు వేచి ఉండే సమయం 8 నిమిషాలు. 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఫాస్ట్‌ట్యాగ్ ప్రవేశపెట్టడంతో, వాహనాల సగటు సమయం 47 సెకన్లకు తగ్గింది. ముఖ్యంగా నగరాలకు సమీపంలోని జనసాంద్రత కలిగిన పట్టణాల్లో వేచి ఉండే సమయాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. అయినప్పటికీ, టోల్ ప్లాజాల వద్ద రద్దీ సమయాల్లో కొంత జాప్యం జరుగుతుంది.

## ప్రతి గ్రామంలో ఫ్లెక్సీల ఏర్పాటుకు సర్కార్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి
ఇండ్ల లబ్ధిదారుల డీటెయిల్స్‌ను ఫ్లెక్సీలుగా తయారు చేయించి గ్రామాల వారీగా పెద్ద కూడలిలో ఏర్పాటు చేయించాలని సర్కారు భావిస్తున్నది. ఈ విధానంతో లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతతో పాటు సంక్షేమ పథకాలపై ప్రచారం వస్తుందని ఈ మధ్య జరిగిన కేబినెట్ సమావేశంలోనూ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.

**స్కీమ్‌ల వారీగా ఫ్లెక్సీలు**

ఈ నెల 26న కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు మరో మూడు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిచబోతున్నది. సాగుకు ఆమోదయోగ్యమైన ఒక్కో ఎకరాకు ఈ సీజన్ కింద రూ.6వేలు (రైతుభరోసా), భూమి లేని రైతు కూలీలకు సైతం రూ.6వేల చొప్పన ఆర్థిక సాయం (ఆత్మీయ భరోసా) అందించనున్నారు. అలాగే కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రకటించనున్నారు. ప్రతి గ్రామంలోనూ ఈ పథకాల కింద ప్రయోజనం పొందునున్న లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించనున్నారు. అందుకోసం ఆయా గ్రామాల్లో స్కీమ్స్ వారీగా పెద్దపెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. వీలైతే గ్రామ సభల సమయంలో లేదంటే ఆ తరువాత మొత్తానికి ఈ నెల 26 లోపు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆఫీసర్లు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

**ఒక్కో గ్రామంలో ఒకటి రెండు చోట్ల**

చిన్న గ్రామాలైతే ఒకచోట, పెద్ద గ్రామమైతే రెండు, మూడు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. ఒక్కో స్కీమ్ కింద ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల సంఖ్య, అందుకోసం ఖర్చు చేస్తున్న నిధుల వివరాలను ఇందులో పేర్కొననున్నారు. ఉదాహరణకు ఒక గ్రామంలో రైతు భరోసా కింద ప్రయోజనం పొందుతున్న రైతుల సంఖ్య 1,150 మంది అనుకుంటే అందుకోసం ఖర్చు చేస్తున్న నిధులు రూ.35 కోట్లు అని ప్రత్యేకంగా ఓ ఫ్లెక్సీపై ముద్రించి గ్రామ కూడలిలో ప్రదర్శించనున్నారు. అలాగే ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారుల సంఖ్య, అందుకోసం ఖర్చు అవుతున్న నిధుల వివరాలతో మరో ఫ్లెక్సీని ఏర్పాటు చేయనున్నారు. కొత్త రేషన్ కార్డులు జారీతో లబ్ధిపొందిన కుటుంబాల వివరాలతో ఇంకో ఫ్లెక్సీ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కింద లబ్ధిపొందిన వారి సంఖ్య, అందుకోసం కేటాయించే నిధులను పేర్కొననున్నారు.

**కొత్త తరహా ప్రచారం**

రుణమాఫీ కోసం ప్రభుత్వం ఒకేసారి దాదాపు రూ.24 వేల కోట్లు ఖర్చు చేసినా అనుకున్న స్థాయిలో ప్రచారం చేయలేకపోయామనే భావన ప్రభుత్వంలో ఉన్నది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచి ప్రతి సంక్షేమ పథకానికి గ్రామాల వారీగా ప్రచారం కల్పించేలా కసరత్తు చేస్తున్నారు. ఈ కొత్త తరహా ప్రచారంతో లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి దాపరికం లేకుండా పారదర్శకత పాటించామనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయని ప్రభుత్వం భావిస్తున్నది.

## ఏడు గంటల పాటు సుధీర్గ విచారణలో కేటీర్

మొదటి పేజీ తరువాయి
సుదీర్ఘంగా సాయంత్రం 5:30 వరకి ప్రశ్నించింది. ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ నమోదు చేసిన కేసు నేపథ్యంలో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఈడీ విచారణలో కేటీఆర్ ను ప్రధానంగా నగదు బదిలీ చుట్టు ప్రశ్నలు సంధించారని నిబంధనలు పాటించకుండా ఇండియన్ కరెన్సీని పౌండ్లలోకి మార్చి పంపడంపై ఈడీ వరుస ప్రశ్నలు వేసినట్లుగా తెలుస్తోంది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ కంపెనీకి నిధులు బదలాయింపు, నిధుల బదలాయింపులో ఫేమా నిబంధనలు ఉల్లంఘనపై ఈడీ కేటీఆర్ ను ప్రశ్నించినట్లుగా సమాచారం. కేటీఆర్ విచారణ సందర్భంగా బషీర్ భాగ్ లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. ఫార్ములా ఈ-రేసు కేసులో ఈడీ అధికారులు ఇప్పటికే అరవింద్‌కుమార్, బీఎల్ ఎన్ రెడ్డిని విచారించారు. అరవింద్‌కుమార్, బీఎల్ ఎన్ రెడ్డి స్టేట్‌మెంట్ల ఆధారంగా కేటీఆర్‌ను ఈడీ అధికారులు విచారించారు.

## మంత్రి కొండా విజ్ఞప్తులకు స్పందించిన కేంద్ర అటవీ శాఖ మంత్రి

మొదటి పేజీ తరువాయి
పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం అటవీ అనుమతులకి సంబంధించి పర్మిషన్లు అడగగా కేంద్రమంత్రి పాజిటివ్‌గా రియాక్ట్ అయినట్లు కొండా సురేఖ చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా (%శ%) వేదికగా పోస్టు పెట్టారు. అర్బన్ పార్కుల విషయమై సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వాటికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. కాగా, గురువారం సీఎం రేవంత్ రెడ్డి బృందం పలువురు కేంద్రమంత్రులను కలిసింది. భూపేందర్ యాదవ్‌తో పాటు కుమారస్వామితో భేటీ అయ్యారు. రిజినల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని భావిస్తున్నది. దీనికి సంబంధించి అటవీశాఖకు సంబంధించి పర్యావరణ అనుమతులు కేంద్ర ఇవ్వాల్సి ఉన్నది. వీటికి సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరగా సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ఉక్క పరిశ్రమ ఏర్పాటుకు అవకాశాలు, అలాగే భారీ పరిశ్రమలకు సంబంధించి కొన్ని ప్రోత్సాహాల కోసం కేంద్రం పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని సీఎం కోరినట్లు సమాచారం.

## ఇక ఫోన్ చేస్తే కనిపించేది నెంబర్ కాదు.. మీరు, మీ వివరాలు

మొదటి పేజీ తరువాయి


అమలు చేయాలంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేయబోతున్నది. మీ ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్న నెంబర్లకు మాత్రమే పేరు కనిపిస్తుంది. ఇది ఇప్పటి వరకు ఉన్న విధానం. ఇక నుంచి మీకు ఏ నెంబర్ నుంచి కాల్ వచ్చినా వారి పేరు కనిపిస్తుంది. ఎగ్జాంపుల్ మీకు ఓ మార్కెటింగ్ కంపెనీ నుంచి కాల్ వచ్చింది అనుకోండి ఇప్పుడు అయితే కేవలం నెంబర్ మాత్రమే కనిపిస్తుంది. ఇక నుంచి ఆ మార్కెటింగ్ కంపెనీ పేరు, వారి వివరాలు డిస్ ప్లే అవుతాయి అన్నమాట. ఆ నెంబర్ ఏ పేరుతో అయితే రిజిస్టర్ అవుతుందో, పేరు కావొచ్చు, కంపెనీ పేరు కావొచ్చు, ఏదైనా కానీ ఇక నుంచి పేరుతోనే మీ ఫోన్‌పై డిస్ ప్లే అవుతుంది అన్నమాట. ఫేక్ కాల్స్, మార్కెటింగ్ కాల్స్‌ను కట్టడి చేయటం కోసం ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురాబోతున్నది కేంద్ర టెలికాం శాఖ. రోజు రోజుకు పెరిగిపోతున్న స్పామ్ కాల్స్, ఫేక్ కాల్స్ కట్టడికి కేంద్ర ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. ఈ మేరకు టెలికాం కంపెనీలకు టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. కాలర్ ఐడీ నేమ్ ప్రెజెంటేషన్ సేవను వెంటనే అమలు చేయాలని అన్ని టెలికాం కంపెనీలను ఆదేశించింది. ప్రస్తుతం మన ఫోన్‌లో ఒకరి నెంబర్ సేవ్ చేసుకుంటే వాళ్లు కాల్ చేసినప్పుడు మనం సేవ్ చేసుకున్న పేరు ఫోన్‌లో డిస్ ప్లే అవుతోంది. అదే మనం నెంబర్ సేవ్ చేసుకోకపోయిన తెలియని కొత్త నెంబర్ల నుండి ఫోన్ వచ్చిన కాల్ చేసింది ఎవరనే విషయం మనం గుర్తించలేం. ప్రస్తుతం ట్రూకాలర్, భారత్ కాలర్ ఐడి, స్పామ్ వంటి థర్డ్-పార్టీ యాప్‌లు ఉపయోగించి కొత్త నెంబర్ల నుండి వచ్చిన వారి వివరాలు తెలుసుకుంటున్నాం. ఈ యాప్‌లలో కూడా కాల్ చేసిన అవతలి వ్యక్తి వివరాలు అంత కరెక్ట్‌గా తెలియజేస్తాయని చెప్పలేం. వీటిని ఆసరాగా తీసుకుని మార్కెటింగ్ చేసే వారు, సైబర్ నేరగాళ్లు కొత్త నెంబర్ల నుండి ఫోన్లు చేసి మోసాలకు పాల్పడుతున్నారు. రోజు రోజుకు ఈ స్పామ్ కాల్స్, ఫేక్ కాల్స్ సమస్య వినియోగదారులకు తీవ్రం అవుతోంది. దీనికి చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కాలర్ ఐడీ నేమ్ ప్రెజెంటేషన్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ విధానం అమల్లోకి వస్తే మనం ఫోన్‌లో నెంబర్ సేవ్ చేసుకున్న, చేసుకోకపోయిన ఫోన్ చేసిన వ్యక్తి పేరు డిస్ ప్లే అవుతోంది. మనకు ఫోన్ చేసిన వ్యక్తి సిమ్ కార్డు తీసుకున్నప్పుడు సమర్పించిన డిటెయిల్స్ మన ఫోన్‌లో కనిపిస్తాయి. ఈ ఫీచర్‌ను గత ఏడాది నుంచే టెలికాం కంపెనీలు పరీక్షిస్తుండగా కాలర్ ఐడీ నేమ్ ప్రెజెంటేషన్ సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని తాజాగా టెలికం కంపెనీలకు టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆదేశించింది. ఈ విధానంతో స్పామ్ కాల్స్, ఫేక్ కాల్స్ సమస్యకు కాస్త చెక్ పడొచ్చని నిపుణులు అంటున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు రెండు గ్యారెంటీలు




న్యూ ఢిల్లీ, జనవరి 16 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకున్నారని, ఆ డబ్బులనే తాము సంక్షేమ పథకాలకు మళ్లించి గ్యారెంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన రెండు గ్యారెంటీలను విడుదల చేశారు. ఢిల్లీలో అధికారంలోకి వస్తే రూ. 500కే సిలిండర్ అందిస్తామని, గృహావసరాలకు 300 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలల పూర్తయిందని, ఏడాదిలోపు 25 లక్షల 50 వేల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా రుణమాఫీ చేయలేదని అన్నారు. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి గ్యారెంటీని నిలబెట్టుకున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది లోనే 55,140 సర్కారు ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. మోదీ ప్రధాన మంత్రి అయ్యి 11 ఏండ్లవుతుందని, ఇప్పటి వరకు కేవలం ఏడు లక్షల ఉద్యోగాలే ఇచ్చారని అన్నారు. వాస్తవానికి ఆయన ఇవ్వాల్సినవి 22 కోట్ల కొలువులని అన్నారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలో పు గృహావసరాలకు ఫ్రీ కరెంటు ఇస్తున్నామని చెప్పారు. తెలంగాణలో తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని అన్నారు. మూడు సార్లు కేజ్రీవాల్ సీఎం, మోదీ పీఎం అయినా ఢిల్లీ అభివృద్ధి చెందలేదని అన్నారు. కాలుష్యం కోరల్లో చిక్కుకున్న ఢిల్లీకి రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉందని అన్నారు. షీలా దీక్షిత్ సీఎంగా ఉన్న సమయంలోనే హస్తిన అభివృద్ధి చెందిందని, దేశంలోనే అతి పెద్ద మెట్రో ను నిర్మించినన ఘనత షీలాదీక్షిత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కిందని చెప్పారు. సీఎన్జీ విధానాన్ని అముల చేసింది కూడా ఆమేనని అన్నారు. రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణం కూడా అప్పుడే జరిగిందని వివరించారు. కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ అని, హామీలు ఇవ్వడమే కాదు అమలు చేసి చూపుతున్నామని వివరించారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, హామీల అమల్లో ఏమైనా సమస్య ఉంటే తాను తెలంగాణ నుంచి వచ్చి ఇక్కడి ప్రభుత్వానికి అండగా ఉంటానని అన్నారు.

**లిక్కర్ పార్ట్ నర్ ను ఓడించాం:**

కేజ్రీవాల్ సర్కారు అవినీతి కూపంగా మారిందని, ఢిల్లీ లిక్కర్ స్కామే ఇందుకు నిదర్శనమని అన్నారు. లిక్కర్ స్కాం పార్ట్ నర్‌గా ఉన్న బీఆర్ఎస్ ను తెలంగాణలో ఓడించామని, అసలు సూత్రధారులను ఓడించేందుకు ఇక్కడికి వచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అంతా జైలు పాలయ్యారని చెప్పారు. ఇక్కడ అవినీతిని నియంత్రిస్తే గ్యారెంటీలు అమలు చేయడం పెద్ద సమస్యే కాదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

**కేంద్రంతో పోరాడుతం:**

దేశ రాజధానిగా ఉన్న ఢిల్లీ అభివృద్ధికి నిధుల కోసం కేంద్రంతో పోరాడుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తమ పార్టీకి లోక్ సభలో వంద మంది ఎంపీల బలం ఉందని, కేంద్రాన్ని నిలదీస్తామని అన్నారు. పార్లమెంటులో బలమే లేని ఆప్ ను గెలిపిస్తే ప్రయోజనం ఉండదని సీఎం అన్నారు.

## ఉద్యోగ సంఘాల ప్రతినిధుల విషయంలో కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి
మంజూరవుతాయి. ఈ క్రమంలోనే 8 సంఘాలకు ఓడీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సెంట్రల్ హైద్రాబాద్(టీఎన్‌టీఓ), తెలంగాణ క్లాస్ 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్), స్టేట్ టీచర్స్ యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్(ఎస్‌టీయూటీఎస్), తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్), ప్రొగ్రెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ టీఎస్ (పీఆర్‌టీయూటీఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టీఆర్‌ఈఎస్ఏ) సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వం ఓడీ సౌకర్యం కల్పించింది.

## నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

తెలంగాణ బ్యూరో, జనవరి 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని అన్ని బీసీ స్టడీ సర్కిల్లలో ఫిబ్రవరి 15 నుంచి ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ కోసం 100 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనుంది. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ %ష్షఫ్.స్ర్రఎెర్బ౧ఎ-ఎఱఱ్తీశ్రీవ.ఝుస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఈ నెల 20 నుంచి 9 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని బీసీ స్టడీ సర్కిల్ సూచించింది. అయితే తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 మించకూడదని సూచించింది. ఎంపిక విధానం ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా, అదేవిధంగా రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేసింది. అర్హత గల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14 వ తేదీ వరకు ఉంటుందని ప్రకటించింది. అన్ని బీసీ స్టడీ సర్కిల్‌లలో 15 ఫిబ్రవరి నుంచి ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం ఉచిత కోచింగ్ నిర్వహించబడుతుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.%రి

## పార్టీ మారిన పది మందిపై వేటు వేయండి

తెలంగాణ బ్యూరో, జనవరి 16 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలు పూర్తి అయినా ఇప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలకు ఉపక్రమించ లేదని బీఆర్ఎస్ పిటిషన్లలో పేర్కొంది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని తెలిపింది. గతంలో కేశం మేఘచంద్ర కేసులో ఇచ్చిన తీర్పు అమలు చేయాలని గులాబీ పార్టీ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ 3 నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘ చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ ప్రస్తావించింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ కేసు విషయంలో న్యాయవాదులతో చర్చించేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీకి వచ్చారు. ఆయన తెలిపిన వివరాల ఆధారంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

## అధికారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి

మొదటి పేజీ తరువాయి


పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలని అన్నారు. మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దని చెప్పారు. అధికారులు, అమాత్యులు వేర్వురు కాదన్నారు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దని చెప్పారు. ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దని అన్నారు. మీ కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరపండి, వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. రూ. 300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క అన్నారు.మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను విడుదల చేశామని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణి, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని అన్నారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధ%శీ% చేయాలని చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల పేరెంట్స్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటామన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక ప్రకటించింన కేంద్రం

మొదటి పేజీ తరువాయి
సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు ఉపయోగపడే విధంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మించనున్నారు. కాగా, ప్రధాని మోదీ ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనుండగా, ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానుంది. దీంతో వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన క్రమంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యుల నియామకం చేపట్టనుంది.



తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఢిల్లీలో 2013 కథే మళ్లీనా!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 2013 ఫలితాల సరళి పునరావృతమవుతుందా? మసకబారిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఆప్ ప్రతిష్ఠ, మారిన రాజకీయ పరిస్థితులు కీలకంగా మారిన 30% స్వింగ్ ఓట్లు, స్పష్టంగా కనిపిస్తున్న ప్రభుత్వ వ్యతిరేకత వెరసి ఈ సందేహానికి తావిస్తున్నాయి. 2015, 2020 లాంటి ఏకపక్ష వాతావరణం మాత్రం కనిపించడం లేదు. 2013 అంటే అవసరమైన మెజారిటీ ఎవరికీ రాని పరిస్థితి! 32 స్థానాలతో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించినా 8 మంది సభ్యుల కాంగ్రెస్ మద్దతుతో 28 స్థానాలు గెలిచిన 'ఆప్' సర్కార్ ఏర్పాటు చేసి, 49 రోజులు మనుగడ సాగించిన కాలమది. 70 స్థానాల అసెంబ్లీలో 36 స్థానాలు ఆపై ఎవరు తెచ్చుకుంటారు? అన్నది పెద్ద ప్రశ్న.. ఇప్పుడు. దేశమంతా ఆసక్తిగా, ప్రత్యర్థి రాజకీయ పక్షాలు ఉత్కంఠగా చూస్తున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరుగనున్నాయి. పాలక 'ఆప్' కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, విపక్షం కాంగ్రెస్.. మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. పేరుకు ముక్కోణమే అయినా ప్రధాన పోటీ ఆప్ బిజెపిల మధ్యే! చిట్టచివరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా కూటమి' భాగస్వాములుగా కలిసి పోటీ చేసిన ఆప్ కాంగ్రెస్‌లు ఇప్పుడు విడివిడిగా తలపడుతున్నాయి. పైపెచ్చు, తృణమూల బెనర్జీ), సమాజ్‌వాదీ పార్టీ (అఖిలేశ్ యాదవ్) వంటి 'ఇండియా కూటమి ఇతర పక్షాలు 'ఆప్'కు బహిరంగ మద్దతు ప్రకటించాయి. ఒక రకంగా కాంగ్రెస్ ఒంటరిదైంది. షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలు, పదిహేనేళ్లు నిరాఘాటంగా ఢిల్లీని ఏలిన కాంగ్రెస్.. ఇటు అసెంబ్లీ ఎన్నికలు గెలవక, అటు కనీసం ఒక లోక్‌సభ స్థానమైనా తన ఖాతాలో వేసుకోలేక చతికిలపడింది. 2014, 2019, 2024 మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఢిల్లీలోని మొత్తం ఏడు సీట్లూ గెలుస్తూ వస్తున్న బిజెపి 1998 తర్వాత ప్రతి అసెంబ్లీ ఎన్నికా ఓడిపోతోంది.

స్వింగ్ ఓట్లు కీలకం

ఒక పార్టీకి కట్టుబడకుండా ఎన్నికను, పరిస్థితిని బట్టి అటు ఇటు మారుతున్న దాదాపు 30 శాతం 'స్వింగ్' ఓట్లు ఢిల్లీ ఎన్నికల్లో అత్యంత కీలకమైనవి. అవి ప్రధానంగా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైపు, అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి 'ఆప్' వైపు మొగ్గుతున్నట్టు గత ఎన్నికల గణాంకాలు చెబుతున్నాయి. ఈ ట్రెండ్‌ను 'బ్రేక్' చేస్తామని, ఈసారి తప్పక తాము ఢిల్లీలో సర్కార్ ఏర్పాటు చేస్తామని బిజెపి ధీమా వ్యక్తం చేస్తోంది. బలంగా వీస్తున్న ప్రభుత్వ వ్యతిరేక పవనాలు, 'ఆప్'కు అంటుకున్న అవినీతి మకిలి, ఆప్ కాంగ్రెస్ విడిగా పోటీ చేస్తుండటం వంటివన్నీ తమకు కలిసి వచ్చే అంశాలని బిజెపి చెప్పుకుంటోంది. దాదాపు అన్ని సామాజిక వర్గాల్లోనూ ఉన్న స్వింగ్ ఓట్లను ఎప్పట్లాగే, ఏ మేరకు 'ఆప్' తన వైపు తిప్పుకోగలుగుతుంది అనే దాన్ని బట్టి వారి విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి. ఢిల్లీ అంతటా స్వచ్ఛంద కార్యకర్తలతో విస్తరించి ఉన్న పార్టీ ఆప్! 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత 2015 అసెంబ్లీ, 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత 2020 అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే సగటున 30 శాతం ఓటు స్వింగ్ బిజెపి కాంగ్రెస్‌ల నుంచి 'ఆప్' వైపుంది. 2015 అసెంబ్లీ తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికలు, అలాగే 2020 అసెంబ్లీ ఎన్నికల తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికలను పరిశీలించి చూస్తే బిజెపి కాంగ్రెస్ పార్టీల వైపుకు 'ఆప్' నుంచి స్పష్టమైన ఓటు స్వింగ్ కనిపిస్తోంది. అగ్రవర్ణాల మొత్తం ఓట్లలో 30 శాతం స్వింగ్ ఓటుంటే, 2020 నుంచి 2024 ఎన్నికల నాటికి అందులో 28 శాతం ఆప్ నుంచి బిజెపి వైపు మళ్లింది. అలాగే, ఒబిసిల్లో 2530 శాతం స్వింగ్ ఓటుండగా, అందులో 31శాతం బిజెపి వైపు మళ్లింది. దళితుల్లో 4550% స్వింగ్ ఓటుంటే అందులో 47%, ముస్లింలలో 5560% స్వింగ్ ఓటుంటే, అందులో 55% ఓట్లు 'ఆప్' నుంచి బిజెపి వైపు మొగ్గినట్టు 'సిఎస్‌డిఎస్‌లోక్‌నీతి' పోస్ట్‌పోల్ సర్వే డేటా చెప్పింది. ఢిల్లీ మహానగరంలో ఆప్‌కు 2025 శాతం బేస్ ఓటుండగా బిజెపికి 3540 శాతం బేస్ ఓటుంది. సగటున 30% తన వైపుకు ఆకట్టుకోగలుగుతున్న ఓటు వల్ల స్పష్టమైన ఆధిక్యత లభించి 'ఆప్' గెలుస్తోంది. గత మూడేసి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికల ఓటింగ్ సరళి, స్వింగ్ తీరును గమనిస్తే ఇది తేటతెల్లమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల గణాంకాల మీద సగటున ఒసిల్లో 29%, ఒబిసిల్లో 29%, దళితుల్లో 41% ముస్లింల్లో 41% ఓట్లను తన వైపుకు అదనంగా ఆకట్టుకొని, స్వింగ్ మొగ్గు సాధిస్తేనే రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో 'ఆప్'కు గెలుపు సాధ్యమవుతుంది. అంటే మొత్తమ్మీద 30% సగటు స్వింగ్ అన్నమాట!

ఏ 'పరివర్తన్' వైపు మొగ్గేరో..?

ఢిల్లీ పరిపాలనలో 'పరివర్తన్', 'మార్పు' తెచ్చితీరుతామని బిజెపి అగ్రనేత, ప్రధాని నరేంద్ర మోడీ బల్లగుద్ది చెబుతున్నారు. నీతివంతమైన పాలన అందిస్తామనే నినాదంతో రాజకీయాల్లోకి వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ పదేళ్ల పాలన పూర్తి అవినీతిమయమని ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా 'ఢిల్లీ మద్యం విధానం' స్కామ్, ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్ సిఎం అధికార నివాసంగా కట్టుకున్న 'అద్దాల మేడ'పై విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఆప్' అగ్రశ్రేణి నేతలైన కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, సత్యేంద్ర జైన్‌లు అరెస్టయి బెయిల్‌పై ఉండటాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇదే కేజ్రీవాల్ పాతిక సంవత్సరాల కింద రాజకీయాల్లోకి రాక ముందు "పరివర్తన్' పేరిట ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతూ 'సమాచార హక్కు' మాధ్యమంగా ఉద్యమించిన సంగతి తెలిసిందే! అప్పుడే ఆయనకు ప్రతిష్ఠాత్మక "రామన్ మెగ్‌సేసే" అవార్డు లభించింది. సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేసిన 'ఆప్' ఢిల్లీ ప్రభుత్వానికి కేంద్రం సహాయ నిరాకరణ చేస్తోందని ప్రచారం అందుకుంది. లెఫ్టినెంట్ గవర్నర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తూ రాజకీయం చేస్తోందన్నది బిజెపిపై వారిది ప్రధాన విమర్శ. ఆర్థిక అసమానతలున్న సమాజంలో విద్య, వైద్యం, ప్రభుత్వమే మెరుగ్గా నిర్వహిస్తూ, ఇతరత్రా పేదలకు సబ్సిడీలు ఇవ్వటం సర్కారు బాధ్యత అని 'ఆప్' వివరిస్తోంది. విద్యుత్, తాగునీటి సరఫరాలో తమ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 'ఉచితాల' కింద రాదంటూ%ౌ% రేవడీ పే చర్చా' చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాలను ఆకట్టుకునే యత్నం చేస్తోంది. సగటున, ప్రతి ఇంటికి నెలకు రూ. 2464 మేర ప్రయోజనం కల్పిస్తున్నట్టు ప్రచారం చేపట్టింది. 'ఆప్' ప్రభుత్వపు పథకాలు నిలిచేవి కావు, కేవలం జనాకర్షక పథకాలు అంటూనే, తాము అధికారంలోకి వస్తే అవి రద్దు కావు, కొనసాగుతాయి అనటం ద్వారా బిజెపి, కాంగ్రెస్‌ల వాదనల్లోని డొల్లతనం ఇట్టే బట్టబయలవుతోంది. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నెలకు రూ. 8500/ ఇస్తామని, అది ఉచితంగా కాకుండా శిక్షణలో, కంపెనీలు పరిశ్రమల్లో పనితో ముడిపెడతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

# క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పాటు ఆరోగ్యంగా

**– ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుంది.**

**– గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి.**

దేవరకద్ర ప్రతినిధి,జనవరి16(తీన్మార్ న్యూస్): క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య స్నేహం, ప్రేమానురాగాలు పెంచుతాయని నాని బుల్స్ యూత్ తెలిపారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో ఉదయ్ సర్మాక జ్ఞాపకార్థంతో క్రికెట్ టోర్నమెంట్ గ్రామంలోని యువకులు నిర్వహించారు. మొదటి బహుమతి నాని బుల్స్ యూత్,రెండవ బహుమతి ఉదయ్ వారియస్ యూత్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు.



ఒకే చోట కూర్చొని ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 16 (తీన్మార్ న్యూస్): గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం– 2025 లో భాగంగా సింగరేణి ఓసి– 2 లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు కల్పించడం జరిగినట్లు జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని తెలిపారు. రహదారి ప్రమాదాలకు ముఖ్యకారణాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని, అందులో ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అతి ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్, నెగ్లిజెన్సీ అండ్ రాష్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించ పోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన స్పష్టంచేశారు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి నియమ నిబంధనలు



తు.చ. తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఓసీ 2 మేనేజర్ క్రిష్ణ ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సుందర్ లాల్, శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ రఫీ మరియు సింగరేణి ఓసీ –2 ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపకారవేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా, జనవరి 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలు చేయుచున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు మరియు వాణిజ్య సంస్థలు, కర్మా గారములు, మోటారు రవాణా సంస్థలు సహకార సంస్థలు ధార్మిక లేదా ఇతర ట్రస్టులలో పని చేయుచున్న కార్మికుల పిల్లలు మరియు కార్మికులకు వివిధ కోర్సులలో 2023–24 విద్యాసంవత్సరములో ఉత్తీర్ణులయిన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.దరఖాస్తు ఫారములు సంబంధిత, సహాయ కార్మిక కమిషనర్ వారి కార్యాలయములో పొందవచ్చునని పూర్తిచేసిన దరఖాస్తులు 15–02–2025 లోపుగా సంబంధిత కార్మిక శాఖ కార్యాలయములో సమర్పించవలెనని అసంపుర్తిగాయున్న లేక గడువు తరువాత సమర్పించబడిన దరఖాస్తులు తిరస్కరించబడునని కార్మిక శాఖ అధికారి రమేష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఐ.టి.ఐ, వారికి 1000 రూపాయలు, పాలిటెక్నిక్ 1500 రూపాయలు, ఇంజనీరింగ్ మెడిసిన్, బి.ఎస్.సి. (అగ్రికల్చర్ ) బి.ఎస్.సి. (వెటర్నరి), బి.ఎస్.సి. (నర్సింగ్ ), వి.ఎస్.సి. (హార్టికల్చర్ ) బి.సి.ఎ,యం.సి.ఎ, బి.పార్మసి, యం.పార్మసి, బి.బి.ఎ. యం.బి.ఎ.. డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టెక్నిషియన్,పి.జి.డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టేక్నిషియన్ కోర్సులు పూర్తి చేసిన వారికి 2000 రూపాయల చొప్పున ఉపకారవేతనాలు చెల్లించడం జరుగుతుంద న్నారు. అభ్యర్థులు వారి క్లాసు లేదా కోర్సులలో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయబడతారు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఉపకారవేతనాలను సంబంధిత సహాయ కమీషనర్లు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్స్ కు గిరిజన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**– గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి. దేశీరాం**

మహబూబాబాద్ జిల్లా, జనవరి 16 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలలోని పోడు భూముల హక్కు పత్రములు కలిగి ఉన్న గిరిజన రైతులకు తెలియజేయునది ఏమనగా, పీఎం కూసుము (ప్రధాన మంత్రి కిషన్ ఊర్జా సురక్ష పవర్ ఇవం ఉత్తన్ మహాభియన్) పథకం ద్వారా సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయుటకు ఉత్సాహం కలిగిన గిరిజన రైతుల నుండి దరఖాస్తులు అహ్వానించుటకు నిర్ణయించనైనదని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి.దేశీరాం నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను ప్రతి సబ్–స్టేషన్ (ఉప–విధ్యత్ కేంద్రము) నుండి 5 కిలో మీటర్ పరిదిలో గల గిరిజన రైతులకు ఇట్టి అవకాశం కలదని ఉత్సాహము గల రైతులు ఈ నెల 19వ తేదీలోగా డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖా కార్యాలయము మహబూబాబాద్ యందు తమ దరఖాస్తులను సమర్పించగలరని కోరనైనది. గిరిజన రైతులు స్వయం సహాయక సంఘాల ద్వారా లీజు / కౌలు పొందే అవకాశం కలదని మరియు ఒక ఎకరాకు 12,500 రూపాయల చొప్పున కౌలు చెల్లించబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇతర వివరముల కొరకు ఫోన్ నెంబర్. 8466 937681, 8522951703 లలో సంప్రదించగలరని అన్నారు.

# మినీ మేడారం జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలి

**– పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**

ములుగు జిల్లా, జనవరి 16 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరిగిన మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక పర్యటించి క్యూలైన్, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవాళ్లను దర్శించుకుంటున్నారని, ఈ సందర్భంలో పారిశుద్ధ్యం లోపించకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. భక్తులు





క్యూ లైన్ లో గద్దెల ప్రాంతానికి వెళ్తున్న సమయంలో తోపులాట జరగకుండా చూసుకోవాలని, అక్కడ త్రాగునీటి ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంపన్న వాగు ప్రాంతంలో పుణ్య స్థానాలు ఆచరించిన అనంతరం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని, మరుగు దొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపి డి ఓ సుమన వాణి, పంచాయితి కార్యదర్శి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త

**జిల్లా ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్**



ములుగు జిల్లా, జనవరి 16 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా చూడాలి



**– జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం జిల్లా లోని యాదగిరిగుట్ట ,రాజాపేట ,ఆలేరు మండలాల్లోగల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,ఇందిరమ్మ ఇండ్ల రికార్డ్ లను , రైతు భరోసా రికార్డ్ లను పరిశీలించారు. అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని, డేటా ఎంట్రీ లో ఎలాంటి తప్పుడు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈరోజు సాయంత్రం వరకు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యువతకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే..



ఆర్మూర్ : యువతకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే కప్ టీ–10 టోర్నమెంట్ ప్రారంభంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రికెట్ ఆడారు. ఆయన బ్యాటింగ్ చేయగా బిజెపి రాష్ట్ర నాయకులు లోక భూపతిరెడ్డి బౌలింగ్ చేసి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. క్రీడాకారులు జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కంచెట్టి గంగాధర్, అనిల్, ప్రశాంత్, మందుల బాలు, తదితరులు పాల్గొన్నారు.

# 18న దుబ్బాకలో ఎమ్మార్పీఎస్ భారీ ర్యాలీ..



దుబ్బాక: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 18న దుబ్బాక మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'లక్ష డప్పులు –వేల గొంతుల' భారీ ర్యాలీ కార్యక్రమం దుబ్బాక లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం నుండి జగ్జీవన్ రామ్ విగ్రహ చౌరస్తా వరకు నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు స్వామి తెలిపారు.గురువారం దుబ్బాకలో వారు మాట్లాడారు.మండలంలోని మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలు ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.మండల ఉపాధ్యక్షులు బెల్లె రమేష్,దుబ్బాక బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు సీ హెచ్.రాజమల్లు,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు ఇస్తారిగల్ల యాదగిరి,చెక్కపల్లి రాజేందర్,సారంపల్లి దుబ్బయ్య పలువురున్నారు.

# వేయి గొంతుకలు, లక్ష డప్పులు రథయాత్ర ప్రారంభం..

**- మచ్చ దేవేందర్, అందే భాస్కర్, ఇంజం వెంకట స్వామి మాదిగ చేతుల మీదుగా రథయాత్ర ప్రారంభం**



కంఠేశ్వర్ : మంద కృష్ణ మాదిగ ఆదేశం మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రకంగా వేయి గొంతుకలు లక్ష డప్పుల రథయాత్ర మొదలైంది. ఈ మేరకు గురువారం మచ్చ దేవేందర్, అందె భాస్కర్,ఇంజం వెంకటస్వామి మాదిగ చేతుల మీదుగా నగరంలోని పులాంగ్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభించారు.ఈ రథయాత్ర ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 58 మండలాలు తిరిగి మాదిగలను, సమాజాన్ని చైతన్యం చేస్తుందని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు తెలియజేశారు. ఫిబ్రవరి 7 నాడు జరిగే వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంత్ చెయ్యాలని నాయకులు పిలుపునివ్వడం జరిగింది.ఈ రథయాత్రను కల నేతలు మచ్చ దేవేందర్, అందే భాస్కర్, జిల్లా ఇంచార్జి ఇంజం వెంకట స్వామి మాదిగ ప్రారంభించడం జరిగింది.ఈ రథయాత్రలో జిల్లా వ్యాప్తంగా డప్పు కళాకారులు వందలాదిగా వచ్చి పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షులు నల్ల మహేందర్ మాదిగ, డప్పు కళాకారులు మండలి అధ్యక్షుడు డప్పు సంతోష్ మాదిగ, రాంపూర్ సాయి మాదిగ, భూమేష్ మాదిగ, నవీన్ మాదిగ, చిట్టి బాబు, డోలక్ దుశాంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు సరికేలా పోశెట్టి మాదిగ, మైలారం బాలు మాదిగ,మంద ప్రభాకర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు తెడ్డు గంగారాం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు,ఎంఎంఎస్ నాయకులు, మాదిగ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి..

**- రామగిరి కోట ను టూరిజం హబ్ గా మార్చండి.**

**- కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు**

**- రాష్ట్ర ఐఐ శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి**



మల్హార్ రావు : మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం, రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి.,అభివృద్ధి చేయాలని
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉందన్నారు. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయని తెలిపారు. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారని. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలిపారు.30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నమన్నారు.ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముందన్నారు.సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయోచ్చని తెలిపారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించామని దీని అమలుకు కేంద్రం సహకరించాలని కోరారు. సందర్శకుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయన్నారు. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సినన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయని,ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిజామాబాద్ ప్రజలు నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి..

**- ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధు శర్మ**



కంఠేశ్వర్ : ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ తెలిపారు.ఎక్కువ శబ్ధంతో డి.జె లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జె ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేధించినట్లు తెలిపారు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలి.మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి. డ్రోన్ ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా,శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు, కల్పిస్తామని,మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు , అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. నిజామాబాద్ జిల్లాలో ఎ (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్ల కు అనుమతించరాదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు ముఖ్యంగా మహిళలు పిల్లలకు చికాకు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది. నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్, ఎస్.హెచ్.ఓలకు / ఎస్.ఐలకు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూ శర్మ, ఐ.పి.యస్. అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది 16-01-2025 నుండి తేది 31-01-2025 వరకు అమలులో ఉంటుంది కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు.

# కళ్ళు చెదిరే అద్భుత దృశ్యం - చారిత్రక ఘట్టం..!!



మహాకుంభమేళా లో చారిత్రక ఘట్టం ఆవిష్కారమైంది. నాగ సాదువులు పెద్ద సంఖ్యలో కుంభ మేళాకు తరలి వచ్చారు. కేవలం మూడు రోజుల సమయంలో రికార్డు స్థాయిలో ఆరు కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు.

కేవలం ఒక్క మకర సంక్రాంతి రోజున దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. పలు పీఠాల అధిపతులు ప్రయాగ్ రాజ్ చేరుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న భక్తులతో ప్రయాగ్ రాజ్ ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతోంది. కుంభమేళాకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. అంచనాల కంటే భారీ స్థాయిలో త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. మూడు రోజుల్లోనే 6 కోట్ల మందికిపైగా పుణ్య స్నానాలు ఆచరించారు. ఒక్క మకర సంక్రాంతి రోజునే (మంగళవారం) 3.5 కోట్ల మందికిపైగా వచ్చినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. అదే రోజున అఖాడాలు, ఆధ్యాత్మిక పీఠాల అధిపతులు, నాగా సాధువులు, సంతులు తొలి రాజస్నానం (షాహి స్నాన్)లో పాల్గొన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు శ్రీ పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఖాఖా సాధువులు త్రివేణీ సంగమంలో తొలి స్నానాలు ఆచరించారు. అఖాడా సాధువుల అగమనం వేళ రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ నుంచి పుష్పవర్షం కురిపించింది. ఇక, తొలిరోజైన సోమవారం 1.65 కోట్ల మందికిపైగా పుష్య పూర్ణిమ స్నానాలు ఆచరించినట్లు అధికారిక లెక్కలు వెలువడ్డాయి. మంగళవారం 3.5 కోట్లు, బుధవారం కూడా సుమారు కోటి మంది మంది దాకా భక్తులు త్రివేణి సంగమానికి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇక అత్యంత కీలకమైన మౌనీ అమావాస్య అయిన జనవరి 29న రానుంది. ఆ రోజు ఏకంగా 10 కోట్ల మంది కంటే అధికంగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. ఈ నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

వచ్చే నెల 26న శివరాత్రి తో మహా కుంభమేళా ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ డీజీపీ ప్రశాంత్ కుమార్ వెల్లడించారు. అందులో 20 శాతం మంది విదేశీయులు ఉంటారని అంచనా వేస్తున్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 13 వేల ప్రత్యేక రైళ్లు కుంభమేళాకు ఏర్పాటు చేసారు. విమాన యాన సంస్థలు భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. యూపీ ప్రభుత్వం కుంభమేళా కోసం దాదాపు రూ 7,500 కోట్లు ఖర్చు చేస్తోంది. అదే సమయంలో కుంభమేళా నిర్వహణ ద్వారా యూపీ ప్రభుత్వానికి ఆదాయం బాగా వస్తుందనే అంచనాలు ఉన్నాయి. తొలి మూడు రోజుల్లోనే కుంభమేళాకు వస్తున్న భక్తులతో అంచనాలు మారుతున్నాయి

# రేషన్ కార్డుల పై క్షేత్రస్థాయి పరిశీలన..



కమ్మర్ పల్లి: మండలంలోని నాగపూర్, కమ్మర్ పల్లి గ్రామాల్లో గురువారం ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో భాగంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను పరిశీలించేందుకు ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్త రేషన్ కార్డు మంజూరుకు లబ్ధిదారులు అర్హులా? కాదా అనే వివరాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా అర్హుల జాబితాను సిద్ధం చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 వరకు ఆయా గ్రామాల్లో క్షేత్ర పరిశీలన నిర్వహించి జాబితాను సిద్ధం చేసి 21 నుండి చేపట్టనున్న గ్రామసభల్లో జాబితాను ప్రవేశపెట్టి, గ్రామ సభలో ఆమదం పొందిన తర్వాత అర్హుల జాబు తాను జిల్లా కలెక్టర్ కు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంగా జమున, సంధ్య, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల మెప్పు కోసం వాస్తవాలు దాచి పెట్టొద్దు

**అధికారులు నిబద్ధతతో పనిచేయాలి**

**తప్పులు చేయొద్దు..జైలుపాలు కావద్దు**

**అధికారులను సున్నితంగా హెచ్చరించిన మంత్రి సీతక్క**



హైదరాబాద్: "మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు, శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలి, అధికారులు, అమాత్యులు వేర్వురు కాదు, మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు..ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు' అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అధికారులను సున్నితంగా హెచ్చరించారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. రూ.300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను కూడా విడుదల చేశామని తెలిపారు.
ప్రతి విభాగంలో ఆన్లైన్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్లైన్లో పరిష్కరించే విధానాన్ని అవలంభించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని సూచించారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధ%శీ% చేయాలని మంత్రి సీతక్క చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికంలో ఉన్నందున బడ్జెట్ను పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి లోకేశ్కుమార్, డైరక్టర్ డా.సృజన, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో దొంగతనాలు చేస్తున్న దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

**- ఆలయ చైర్మన్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**



కామారెడ్డి: కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు రెండు మండలాల్లో ఆలయాల్లో దొంగతనం చేస్తున్న దొంగలను కామారెడ్డి పోలీసులు పట్టుకొని గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. ఈ నెల 10న కామారెడ్డిలోని అశోక్ నగర్ కాలనీలో గల ఐదు ఆలయాల్లో జరిగిన దొంగతనంపై ఆలయ చైర్మన్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. గురువారం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముగురు అనుమానితుల్ని పట్టుకున్నామని, వారిని విచారించగా విచారణలో కామారెడ్డి పోలీస్ స్టేషన్ పీరిధిలో 5, దేవునిపల్లి పరిధిలో 3, భిక్కనూరు, రామారెడ్డి, ఎడపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 దొంగతనాలు చేసినట్లు తేలింది. ఈ కేసులో కామారెడ్డికి చెందిన నిమ్మలవోయిన సురేష్, డిచ్ పల్లి మండలం నడిపల్లికి చెందిన రుద్రబోయిన గణేశ్, ఎడపల్లి మండలం తాడెం గ్రామానికి చెందిన గాజుల శ్రీధర్ లను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి రూ.4 లక్షల విలువ చేసే మూడు గ్రాముల బంగారం, మూడు బైకులు, రెండు మైక్ సెట్లు, ఒక ఆటో, ఒక మేక, 7 జతల వెండి కండ్లు, ట్రాక్టర్ బ్యాటరీ, సెల్ ఫోన్ రికవరీ చేశారు. నిందితులను రిమాండ్ కు తరలించనున్నట్లు పేర్కొన్నారు.

# గ్రామసభను పరిశీలించిన భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్

మల్హార్ రావు/మహాముత్తారం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను అర్హులైన పేదలకు ఎంపిక చేయాలనే ఆదేశాల మేరకు గురువారం మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సభను భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు బరోసా పథకం అమలును మహముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ పరిశీలనలో పథకాల అమలు విధానం, లబ్ధిదారుల సమస్యలు,అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 3 పథకాలకు 30 వేల కోట్లు... నిధులు ఎలా...

### 26 టెన్షన్

హైదరాబాద్: 26 జనవరి. ఈ డేట్ గుర్తొస్తేనే కంగారు పడుతోందట కాంగ్రెస్ సర్కార్. గణతంత్ర్య దినోత్సవం, రాజ్యాంగం అమలైన రోజైన జనవరి 26 నుంచి పలు కీలక పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు భరోసా, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మూడు పథకాలకు వేల కోట్ల రూపాయలు అవసరం ఉండగా ప్రభుత్వ ఖజానాలో మాత్రం అంత డబ్బు లేదట.కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలుతో పాటు ఉద్యోగుల జీతాలు-పెన్షన్లు, రోటీన్‌గా జరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలకే నిధులు సరిపోవడం లేదట. పైగా గత ప్రభుత్వాలు చేసిన అప్పులకు వడ్డీలు, నెలవారి వాయిదాలు చెల్లించే సరికే కాంగ్రెస్ సర్కార్‌కు తలప్రాణం తోకకు వస్తోందట.రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా భూములన్నింటికీ కాకుండా వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఆ లెక్కన చూసుకున్నా తెలంగాణలో దాదాపు కోటీ 40లక్షల ఎకరాల భూములు వ్యవసాయ యోగ్యంగా ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.అంటే రైతు భరోసా మొదటి విడత జనవరి 26 ప్రారంభిస్తే ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున దాదాపు కోటీ 40లక్షల ఎకరాలకు దాదాపు 8,400 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.ఇక జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో మొత్తం 1.16 కోట్ల కుటుంబాలు ఉన్నాయని నిర్వహించిన ఇంటింటి సర్వేలో తేలింది. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయట. ఈ కార్డుదారుల్లో దాదాపు 22 లక్షల మందికి భూమి లేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీరికి రైతు భరోసా కింద మొదటి విడతలో 6వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తే 1,320 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి.రైతు కూలీలను అర్హులుగా గుర్తించే విషయంలో డైలమాలో ఉందట సర్కార్. ఉపాధి హామీ కూలీల్లో సగం మందిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని, దాని ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని రేవంత్ సర్కార్ భావిస్తోందట. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న రైతు కూలీలు 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 200 కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున ఇచ్చి 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.

ఇక జనవరి నెలాఖరు నుంచి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం తెలంగాణలో దాదాపు 84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల ఆర్థిక సాయంలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల చొప్పున చెల్లించినా 5 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అంటే రైతు భరోసాకు 8వేల 400 కోట్లు, రైతు కూలీలకు 1,320 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు 5వేల కోట్లు..మొత్తం కలిపి దాదాపు 15 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. ఇక జనవరి 26 తర్వాత నాలుగు రోజులకే ఫిబ్రవరి 1న ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు మరో 4వేల 500 వేల కోట్లు కావాలి. అంటే తెలంగాణ సర్కార్‌కు ప్రస్తుతం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు అవసరం.ప్రజల్లో నమ్మకం పోతుందని, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారతామనే ఆందోళన..ఇక రోటీన్‌గా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూడా డబ్బులు కావాల్సిందే. అందుకే జనవరి 26 వస్తోందంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కంగారు పడుతోందట. ఈ నేపథ్యంలోనే ఖజానాను నింపుకునేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.ఏడాది కాలంగా నానుతూ వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను జనవరి 26న ప్రారంభించకపోతే ఇటు ప్రజల్లో నమ్మకం కోల్పోవడంతో పాటు, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతామని రేవంత్ సర్కార్ ఆందోళన చెందుతోందట.

ఎలాగైనా ఖజానాకు 20 వేల కోట్ల రూపాయలను జమచేసి మాటిచ్చినట్లు ఆయా పథకాలను అమలు చేసి తీరాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను సమీకరించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందా లేదా తెలియాలంటే జనవరి 26వరకు వెయిట్ చేయాల్సిందే.

# కొత్త పథకాలు.. నేటి నుంచే ఫీల్డ్ సర్వే




### - సర్వే ను పరిశీలించిన కలెక్టర్ దివాకర్ టిఎస్

తాడ్వాయి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఉత్తమ పథకాలను ప్రవేశపెడుతున్న సందర్భంగా గురువారం మండలంలోని మేడారం, తాడ్వాయి, అంకంపల్లి, గంగారం గ్రామాలలో అధికారులు క్షేత్రస్థాయిలో ఇళ్లల్లోకి వెళ్లి ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అనే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వమే నేరుగా ప్రజల వద్దకు చేరుకొని ఇల్లు తిరిగి సర్వే నిర్వహించి లబ్ధిదారుల జాబితా తయారీ ప్రక్రియ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి నల్లెల శ్రీధర్ అధికారులు మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఫీల్డ్ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను సూచించారు. సర్వే ద్వారా రైతులు పేద కుటుంబాలు ఇండ్లకు నోచుకోని పేదలు వంటి లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. గ్రామ సభల సమయంలో ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ ఓంటేరు దేవరాజ్, తాడ్వాయి, మేడారం, అంకంపల్లి, గంగారం గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్న రెవిన్యూ, వ్యవసాయ శాఖ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాగల కార్యం తీరిస్తున్న కౌశిక్ రెడ్డి

కరీంనగర్: కాగల కార్యం కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే.. రేవంత్ రెడ్డి ఎందుకు తొందర పడుతున్నట్టు?ఇప్పటికే చాలా అరెస్టులు జరిగిపోయాయి.. ముందుముందు జరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఉపయోగం లేదు. భారత రాష్ట్ర సమితికి జరిగిన నష్టం కూడా లేదు. ఇలా అరెస్టు జరుగుతుంటే.. అలా బెయిల్ వచ్చేస్తోంది. అంత వీక్ గా పోలీసులు కేసులు పెడుతున్నప్పుడు.. ప్రభుత్వం ఇంత హంగామా చేయడం నిజంగా ఎందుకని ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్త నుంచి వినిపిస్తోంది.: ప్రస్తుత ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న తీరు.. వారు బెయిల్ మీద బయటికి వస్తున్న తీరు ఒకింత హైడ్ అండ్ సీక్ గేమ్ ను తలపిస్తోంది. సహజంగా ఈ పరిణామాన్ని ప్రజల్లో సానుభూతిగా మలచుకోవడానికి భారత రాష్ట్ర సమితి రకరకాల ప్రయత్నాలు చేస్తోంది.. అందువల్లే జనంలోకి అక్రమ కేసులు అంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఈ కేసులతో తమకు ఏమి కాదని గులాబీ నేతలకు కూడా తెలుసు. కాకపోతే వారికి కావాల్సింది ప్రచారం.. ప్రజల్లో పెంచుకోవలసిన ఇమ్యూనిటీ.. దానివల్లే తాము బలపడతామని వారికి కూడా తెలుసు.. అందువల్లే ప్రభుత్వం పెట్టే ఏ చిన్నపాటి కేసునైనా సరే గులాబీ నేతలు పెద్దగా ప్రచారం చేసుకుంటున్నారు. సొంత మీడియా, సోషల్ మీడియాలో యోధులు లాగా ప్రజెంట్ చేసుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 13 నెలలు దాటిపోయింది. ఈరోజుకు కూడా గులాబీ అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావు, కవితను ఫిక్స్ చేసే ఒక కేసును కూడా గట్టిగా పెట్టలేకపోయాడు.. ఆరోపణల వరకు మాత్రమే పరిమితమవుతున్న ఆయన.. ఏ కేసులను బలమైన సాక్ష్యాలను బయట పెట్టలేకపోయారు. అందువల్లే లొట్ట పీస్ కేసు అని కేటీఆర్ అంటున్నాడు. ఏం పీక్కుంటావో పీక్కో అంటూ సవాల్ విసురుతున్నాడు. ఉదాహరణకి ఫార్ములా కేసు తీసుకుంటే.. గవర్నర్ ఆల్రెడీ పర్మిషన్ ఇచ్చారు. ఇందులో ఏసీబీ, ఈడీ ఎంటర్ అయింది. ఈ కేసు వల్ల కేటీఆర్ కు ఏమీ కాదని.. గ్రీన్ కో విరాళాల గురించి కాంగ్రెస్ సోషల్ మీడియాలో మొత్తుకుంటున్నప్పటికీ.. పెద్దగా అందులో కేటీఆర్ బుక్ అయ్యే అవకాశం లేదు. మహా అయితే కొద్దిరోజులపాటు కేటీఆర్ జైల్లో ఉంటాడు.. అంతే అంతకుమించి ఏమీ ఉండదు. మరోవైపు ఎన్నికల బాండ్లు చట్టబద్ధమైనప్పుడు.. గ్రీన్ కో కంపెనీ పై ప్రభుత్వం తీసుకునే చర్యలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరం.క్యాబినెట్ ఆమోదం లేకుండానే.. సర్కారు సమ్మతి తెలపకుండానే నిధులు ఇచ్చారనే విషయంపై కేసు పెట్టారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా ఇందులో ప్రవేశించింది. కానీ విధానపరమైన లోపాలు వేరు.. అవినీతి అనేది వేరు.. ఈ కేసులో అవినీతిని నిరూపించడం చాలా కష్టమని అధికారులు అంటున్నారు.. కవిత మీద ఆమధ్య ఢిల్లీ మద్యం ముడుపుల కేసు నమోదయింది. చివరికి ఆమెకు బెయిల్ వచ్చింది. అయితే అన్ని రోజులు ఆమె జైల్లో ఉండడం రేవంత్ ఘనత కాదు.. కానీ ఆ కేసు తర్వాత.. బెయిల్ మీద వచ్చి విడుదలైన తర్వాత కవిత మరింత బలోపేతమైంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తిరుగుతోంది. ఇలా కేసులు పెట్టడం ద్వారా గులాబీ నేతల మీద క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది అంటే.. ఈ ప్రశ్నకు సమాధానం లభించడం కష్టమే.ఉదాహరణకు పాడి కౌశిక్ రెడ్డి ఉదంతాన్ని పరిగణలోకి తీసుకుంటే.. పోలీసులు అరెస్టు చేసి హడావిడి చేశారు.. అత్యంత వీక్ గా రిమాండ్ రిపోర్ట్ రెడీ చేశారు.

ఈ మాత్రం దానికి రచ్చ రచ్చ చేశారు.. బెయిల్ ఇచ్చే కేస్ అయితే.. ఎందుకు అరెస్ట్ చేశారో పోలీసులకే తెలియాలి. కౌశిక్ రెడ్డి దారుణంగానే మాట్లాడుతున్నాడు. దురుసుగా వ్యవహరిస్తున్నాడు. అలాంటి వాళ్ళ జోలికి రేవంత్ వెళ్లకపోవడమే మంచిది. ఐనా కాగల కార్య కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే రేవంత్ రెడ్డి తొందరపడటం నిజంగా హాస్యాస్పదం. స్థూలంగా చెప్పాలంటే నేటికి రేవంత్ రెడ్డికి అధికారుల మీద పట్టు దొరకలేదు. ఎప్పటికప్పుడు కేసులు వివరాలు గులాబీ నేతలకు వెళ్లిపోతున్నాయి. ఈ లెక్కన చూస్తే రేవంత్ ఎలాంటి అడుగులు వేసినా.. కష్టమే.. ఎందుకంటే ఇంటిగుట్టు లంకకు చేటు.

# దేగాం గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే..



ఆర్మూర్ : ఆలూర్ మండలం కేంద్రంలోని దేగాం గ్రామంలో గురువారం రైతు భరోసా సర్వేను ఏవో రాంబాబు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్, ఆలూర్ తహసీల్దార్ రమేష్ ఆధ్వర్యంలో సర్వేను పరిశీలిచారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, అంటే రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు సేకరించి పకడ్బందీగా సర్వే నిర్వహించారని సూచించారు. రేషన్ కార్డు సర్వే ను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 92 మంది అర్హులు లిస్ట్ వచ్చింది అని,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వే, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆలూర్ సొసైటీ వైస్ చైర్మన్ రాజేశ్వర్, డైరెక్టర్ దేగాం ప్రమోద్,ఏఈవో వసుధం, రమ్య, జూనియర్ అసిస్టెంట్ కాళిదాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీవ సమాధి కలకలం తప్పి మృతదేహాన్ని బయటికి తీసిన పోలీసులు

హైదరాబాద్ : కేరళలో ఓ వ్యక్తి జీవ సమాధి అయినట్టు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. ఆ వ్యక్తి పేరు గోపన్ స్వామి. తిరువనంతపురంకు చెందిన గోపన్ స్వామి జీవ సమాధిలోకి వెళ్లారంటూ ఇటీవల ఆయన కుటుంబ సభ్యులు ప్రచారం చేశారు. ఈ మేరకు పోస్టర్లు వేశారు. అయితే గోపన్ స్వామి జీవ సమాధి అయ్యాడన్న విషయం బంధువులకు, స్థానికులకు తెలియకపోవడంతో ఈ వ్యవహారం అనుమానాలు రేకెత్తించింది. దీనిపై గోపన్ స్వామి కుమారులు రాజేశన్, సనందన్ స్పందిస్తూ తాను జీవ సమాధి అయ్యేటప్పుడు ఎవరూ చూడరాదని తమ తండ్రి చెప్పాడని, అందుకే తాము ఎవరికీ చెప్పలేదని వెల్లడించారు. ఈ వ్యవహారం ప్రభుత్వ వర్గాల వరకు వెళ్లడంతో, సబ్ కలెక్టర్ ఆల్ ఫ్రెడ్ ఓవీ రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని



నెయ్యాటింకర వద్ద ఉన్న ఓ దేవాలయం సమీపంలో గోపన్ స్వామి జీవ సమాధి అయినట్టు కుటుంబ సభ్యులు చెప్పగా. ఆ సబ్ కలెక్టర్ పోలీసుల సాయంతో ఆ ప్రదేశానికి వెళ్లారు. ఆ సమాధిని తవ్వుతుండగా కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దాంతో, హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్న అధికారులు భారీగా పోలీసులను రంగంలోకి దింపి తవ్వకం కొనసాగించారు. సమాధి లోపల కూర్చుని ధ్యానం చేస్తున్న స్థితిలో గోపన్ స్వామి మృతదేహం కనిపించిందని, సమాధిలో ఆయన ఛాతీవరకు పూజా సామగ్రితో నింపారని పోలీసులు వెల్లడించారు. కాగా, గోపన్ స్వామి మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు పోస్టుమార్టం కోసం తిరువనంతపురం వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టిన సోయా పంట రైతులు..

**- మార్కెట్ యార్డులో ఉన్న పంట కొనుగోలు చేయాలి రైతుల డిమాండ్..**
**- బాన్సువాడ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన రైతులు,**
**- కొనుగోలు జరపడానికి శాయాశక్తుల కృషి చేస్తా రైతులకు హామీ ఇచ్చిన సబ్ కలెక్టర్,**
**- రైతుల విన్నపం మేరకు సోయా పంట కొనుగోళ్లపై విచారణ జరిపిస్తా సబ్ కలెక్టర్,**

మద్నూర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సోయా పంటకు మద్దతు ధర 4,892 ప్రకటిస్తూ మద్నూర్ మార్కెట్ యార్డులో మద్నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు పంట కొనుగోలు జరిపి పూర్తిగా నిలిపివేయడం జరిగింది. మద్దతు ధర కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన రైతుల పంట దాదాపు 5వేల నుండి పదివేల క్వింటాళ్ల వరకు అలాగే ఉండిపోవడంతో గురువారం నాడు మార్కెట్ యార్డులో కొనుగోలు జరగకుండా నిలిచిపోయిన పంట రైతులు రోడ్డెక్కి రాస్తారోకో ఆందోళన చేపట్టారు. ఈ విషయాన్ని మద్నూర్ తాసిల్దార్ ఎండి ముజీబ్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి దృష్టికి తీసుకు వెళ్లడం సబ్ కలెక్టర్ హుటా హుటిన మద్నూర్ సందర్శించి తాసిల్దార్ కార్యాలయంలో రైతులతో చర్చించారు. మద్నూర్ మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో జరిగిన సోయా పంట మద్దతు ధర కొనుగోళ్లపై సబ్ కలెక్టర్ ఆరా తీశారు రైతులు తెలిపిన వివరాల ప్రకారం కొనుగోళ్లపై విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చారు. ఈనెల ఏడవ తేదీతో కొనుగోలు పూర్తిగా నిలిపివేయడం దాదాపు మార్కెట్ యార్డులో ఐదు వేల నుండి



పదివేల క్వింటాళ్ల వరకు కొనుగోలు జరగకుండా పంట రైతులు గురువారం రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎలాగైనా మా పంటను కొనుగోలు జరిపించాలని ఆందోళన చేపట్టిన రైతులు సబ్ కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేస్తూ విజ్ఞప్తి చేశారు పంట కొనుగోళ్లపై 100కు 100% నమ్మకం ఇవ్వకపోయినప్పటికీ మిగిలిపోయిన రైతుల పంట కొనుగోళ్ల కోసం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి కొనుగోలు జరిగే విధంగా షయాశక్తుల కృషి చేస్తానంటూ రైతులకు హామీ ఇచ్చారు. జిల్లా మార్క్ఫెడ్ డిఎం వస్తున్నట్లు కూడా తెలిపారు సబ్ కలెక్టర్ హామీతో రైతులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

# హైదరాబాద్ నడిబొడ్డున బీదర్ దొంగల కాల్పులు

హైదరాబాద్ : నగరంలో ఎప్పుడూ బిజీగా ఉండే ఏరియా అఫ్జల్ గంజ్‌లో గురువారం రాత్రి కాల్పుల కలకలం చోటు చేసుకుంది. అందరూ ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్న సమయంలో ఒక్క సారిగా కాల్పుల శబ్దం వినిపించింది. దీంతో అందరూ అవాక్కయ్యారు. కొంత మంది ఇతరుల్ని పట్టుకోవడానికి ప్రయత్నించడం, వారు వెళ్లి ఓ ట్రావెల్స్ ఆఫీసులో దాక్కోవడం వంటి దృశ్యాలు అక్కడ కనిపించాయి. అదే సమయంలో ట్రావెల్స్ కార్యాలయం మేనేజర్‌పైనా దుండగులు కాల్పులు జరిపినట్లు సమాచారం. అచ్చం సినిమా సీన్‌లా జరిగిపోవడంతో ప్రజలు అవాక్కయ్యారు. కాల్పులు జరిపినది బీదర్ కు చెందిన ఏటీఎం దొంగల ముఠాగా గుర్తించారు. వారిని పట్టుకు నేందుకు బీదర్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా వారు హైదరాబాద్‌లో షెల్టర్ తీసుకున్నట్లుగా సమాచారం రావడంతో బీదర్ నుంచి పోలీసులు వచ్చారు. అఫ్జల్ గంజ్‌లో వారున్న ప్రాంతాన్ని గుర్తించి చుట్టుముట్టారు. అయితే బీదర్ పోలీసుల్ని గుర్తు పట్టిన దొంగలు వారిపై కాల్పులు జరిపారు. పక్కనే ఉన్న ట్రావెల్స్ ఆఫీసులోకి దూరారు. బీదర్ పోలీసులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ పోలీసులు కూడా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో ఒక దొంగని బీదర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. ఇంకా బీదర్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతోంది.

బీదర్‌లో గురువారం ఉదయమే ఈ ముఠా దోపిడీ చేసింది. శివాజీ చౌక్ వద్ద ఉన్న ఓ ఎటిఎం సెంటర్‌లో డబ్బులు పెట్టడానికి వచ్చిన వాహన సిబ్బందిపై బైకుపై వచ్చిన ఇద్దరు దొంగలు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు సెక్యూరిటీ గార్డులు మృతిచెందగా,




మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. తర్వాత, దొంగలు రూ.93 లక్షల నగదుతో పారిపోయారు. ఈ సంఘటన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి దగ్గరలో చోటుచేసుకుంది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, సిసి కెమెరా ఆధారాల ద్వారా నిందితులను గుర్తించారు.

అక్కడ దోపిడీ చేసిన డబ్బులతో వారు పారిపోయి హైదరాబాద్ వచ్చిన ట్లుగా గుర్తించారు. వారిని వెంబడిస్తూ బీదర్ పోలీసులు కూడా వచ్చారు. తమ ఉనికి తెలియదని అనుకున్న ఆ దొంగలు బీదర్ పోలీసులు తమ వెంట రావడంతో పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అఫ్జల్ గంజ్ కాల్పులు చోటు చేసుకున్నాయి. వారు ఎక్కడికీ తప్పించుకు పోకుండా హైదరాబాద్ పోలీసుల సాయం తీసుకుంటున్నారు. కర్ణాటకలో సంచలనం సృష్టించిన ఈ బీదర్ దోపిడీలో నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకూడదని అక్కడి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఈడీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత..




హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఈడీ విచారణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. తన నివాసం నుంచి నేరుగా ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మరోవైపు ఈడీ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. ఇంకోవైపు పెద్ద సంఖ్యలో ఈడీ కార్యాలయం వద్దకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ తోపులాట చోటుచేసుకుంది. అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో ఒక్కొక్కరిని పోలీసులు అదుపులోకి తీసుకుని గోషామహల్ స్టేడియంకు తరలిస్తున్నారు. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. వారు ఇచ్చిన స్టేట్మెంట్ల ఆధారంగా కేటీఆర్ ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఈడీ కార్యాలయంలోకి కేటీఆర్ మినహా మరెవరినీ అనుమతించలేదు.

# నిజామాబాద్‌లో పసుపు బోర్డు

**– వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్రమంత్రి పియూష్ గోయల్**



నిజామాబాద్‌సిటీ: నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్‌తో కలిసి వర్చువల్‌గా జాతీయ పసుపు బోర్డును ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్య క్రమంలో ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పియూష్ గోయల్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఆశీస్సుల కార ణంగానే పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామని, తొలి పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగా రెడ్డికి అభినందనలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రైతుల ఉత్పత్తులు గతంలో ఎక్కువగా ఎగుమతి అయ్యేవి కాదని, ప్రధాని మోడీ కృషితో ఆ పరిస్థితి మారిందని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన పసుపు పండిస్తారని, అందుకే నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటులో ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చాలా ఉందని, పసుపు సాగు నాణ్యత మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పసుపు ప్రాధాన్యం కరోనా సమయంలో అందరికీ తెలిసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ ఎగుమతి రవాణా అన్నింటిపై కేంద్రం ఆధ్వర్యంలో పసుపు బోర్డు దృష్టి సారిస్తుందని, 40 సంవత్సరాల రైతుల పసుపు బోర్డు కల నిజం చేశామని అన్నారు. పసుపు రైతుల అభివృద్ధికి పసుపు బోర్డు పనిచేయడం ప్రారంభిస్తుందని, స్పైస్ బోర్డు నిధులను ప్రస్తుతం దీనికి ఉపయోగిస్తామని తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో పసుపు బోర్డుకు తగిన నిధులు ఇస్తామన్నారు. పసుపు బోర్డుకు అధికారులు, సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. రెండేండ్లలో పసుపు ఉత్పత్తి రెండింతలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, స్పైస్ బోర్డు నేషనల్ సెక్రటరీ రమశ్రీ సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

# ప్రయివేటు ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ కొరడా




హైదరాబాద్: ప్రయివేటు ట్రావెల్స్ బస్సులపై రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. వరుస దాడులతో ట్రావెల్స్ బస్సుల యజమానులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘిస్తున్న బస్సులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులపై దృష్టి సారించారు. కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, కన్యాకుమారి, కర్ణాటక, బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్, గోవాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు తనిఖీలు చేస్తున్నారు.తెలంగాణ ట్యాక్స్ కట్టని బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు.లగేజీ తరలించే వాహనాలపై సీరియస్‌గా వ్యవహరిస్తున్నారు.నిబంధనలుఉల్లంఘించిన 16బస్సులపై కేసులునమోదు చేశారు.

# విధుల్లో నిర్లక్ష్యం వద్దు

**– సబ్‌స్టేషన్లల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ట్రాన్స్‌కో సీఎండీ**



హైదరాబాద్: విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని టీఎస్ ట్రాన్స్‌కో సీఎండీ డీ కృష్ణ భాస్కర్ హెచ్చరించారు.బుధవారం నాడాయన రాయదుర్గంలోని 400 కేవీ సబ్‌స్టేషన్, గచ్చిబౌలిలోని 220 కేవీ సబ్‌స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడి చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండెంట్ ఇంజినీర్లు, సిబ్బందితో సబ్‌స్టేషన్ల నిర్వహణపై పలు ప్రశ్నలు అడిగి, సమాధానాలు తెలుసుకున్నారు. స్టోర్స్‌లో ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్నందున సబ్‌స్టేషన్ల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఇన్సులేటర్లు, సర్క్యూట్ బ్రేకర్స్ సహా ఇతర రోలింగ్ స్టాక్‌ను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం 33 కేవీ ఫీడర్ల వద్ద పవర్ సప్లరు పొజిషన్‌ను సమీక్షించారు. సబ్‌స్టేషన్ల నిర్వహణపై ఇంజినీర్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలనీ, అవసరమైన చర్యల గురించి హెడ్‌క్వార్టర్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు. సీఎమ్‌డీ వెంట ట్రాన్స్‌మిషన్ డైరెక్టర్ టీ జగత్‌రెడ్డి కూడా ఉన్నారు.

# ఇన్‌స్టాగ్రాంలో పరిచయం.. లైంగికదాడి




ఆదిలాబాద్: ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైన యువకుడు బాలికను అపహరించి లైంగికదాడికి పాల్పడిన ఘటన ఆదిలాబాద్ పట్టణంలో వెలుగు చోటుచేసుకుంది. ఆదిలాబాద్ రిమ్స్‌లో చదువుకుంటున్న పట్టణానికి చెందిన బాలిక(17)కు ఇన్‌స్టాగ్రాంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులకు చెందిన శివ(22) అనే యువకుడు పరిచయమయ్యాడు. మాయమాటలు చెప్పి పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె ఈ నెల 9న వీరిద్దరూ సికింద్రాబాద్‌లో కలుసుకున్నారు. అనంతరం ఆ యువకుడు ఆమెను ప్రలోభపెట్టి లైంగికదాడి చేశాడు. బాలిక కళాశాలలో కనిపించకుండా పోవటంతో కుటుంబ సభ్యులు ఈ నెల 10న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదు చేశారు. దర్యాప్తులో బాలిక ఆచూకీ తెలుసుకున్న పోలీసులు ఆమెను ఆదిలాబాద్‌కు రప్పించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఆ వాంగ్మూలం మేరకు బాధితురాలిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించి నిందితుడిపై పోక్సో కేసును నమోదు చేశారు. నిందితుడిని బుధవారం కోర్టులో హాజరుపర్చి జిల్లా జైలుకు తరలించినట్టు సీఐ కరుణాకర్‌రావు తెలిపారు.

# రహదారి భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

**– మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు : జేటీసీ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్**




సిటీ: రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందని రవాణా శాఖ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేటీసీ మాట్లాడుతూ.. 75 శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, మిగిలిన 25శాతం వాహన, రోడ్డు కండిషన్ బాగా లేకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యంగా యువత ఈ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణం కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తున్న అంశమన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా కమిషనర్ సురేంద్ర మోహన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దాంతోపాటు తనిఖీలు చేపడుతున్నామన్నారు. త్రైమాసిక పన్ను చెల్లించని వాహనదారులు జనవరి 30 లోపల చెల్లించాలన్నారు. లేనిపక్షంలో భారీ జరిమానాతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రవాణా శాఖ జిల్లా అధికారి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్మూర్ మోటారు వాహన తనిఖీ అధికారి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ప్రతి వాహనం ఫిట్‌నెస్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంవీఐలు రాహుల్ కుమార్, కిరణ్ కుమార్, ఏవో ప్రహ్లాద్, ఏఎంవీఐలు శ్రీనివాస్, సాగర్, పవన్ కళ్యాణ్, వివిధ వాహనాల డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రజా పోరాటాలు

**– సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**– నల్లగొండలో ఆ పార్టీ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ**




క్లాక్‌టవర్: రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. జనవరి 25వ తేదీ నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్లను బుధవారం నల్ల గొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమాల దిక్సూచి,పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సీపీఐ(ఎం) అని చెప్పారు. 25న ప్రజాప్రదర్శన, బహిరంగ సభ సంగారెడ్డిలోని పీఎస్‌ఆర్ గ్రౌండ్స్‌లో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కడ ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడితే అక్కడ పోరు కెరటం ఎగరేసేది సీపీఐ(ఎం) అని చెప్పారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, జిల్లాలో డిండి ఎత్తిపోతలు, నక్కలపల్లి గండి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను తిరస్కరించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. ప్రభుత్వం మారింది తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. పేదలు తలదాచుకోవడానికి జానెడు జాగా లేక అల్లాడిపోతున్నారని, వారికి ఇండ్ల స్థలాల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్లలో సీపీఐ(ఎం) ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించినట్టు చెప్పారు. డిండి ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ఆయకట్టు సుమారు 70 వేల నుంచి లక్ష ఎకరాలు ఉంటుందని, మూసీలో మురికిని తలించి మంచినీరులా మారుస్తామన్న ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నట్టు చెప్పారు. గోదావరి, కృష్ణా జలాలతో మూసీ నదిని అనుసంధానం చేయాలని కోరారు. అలాగే, అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను, నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు దోచి పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధా కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, వి.వెంకటేశ్వర్లు, నాయకులు గంజి మురళి, దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళపై సామూహిక లైంగికదాడి

**– నిందితుల అరెస్ట్**

**– రిమాండ్‌కు తరలించిన పోలీసులు**



చేగుంట: మతిస్థిమితం లేని మహిళపై ముగ్గురు దుండగులు సామూహిక లైంగికదాడి చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు రామాయంపేట సీఐ వెంకట్ రాజాగౌడ్ తెలిపారు. చేగుంట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు తెలియజేశారు.జనవరి 8వ తేదీన మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతాపూర్ హంస ఫ్యామిలీ రెస్టారెంట్ పక్కనగల అంబేద్కర్ విగ్రహం వెనకాల మతిస్థిమితం లేని ఒక మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. చేగుంట మండల కేంద్రం నుంచి కోళ్లను సరఫరా చేసే వాహనం మీద పనిచేసే డ్రైవర్, హెల్పర్లు ఈ దారుణానికి ఒడిగట్టినట్టు పోలీసులు గుర్తించారు. నిందితులు తూప్రాన్ పట్టణానికి చెందిన సయ్యద్ అఫ్రోజ్(24), చేగుంట పట్టణానికి చెందిన గౌర బసవరాజ్(21), బీహార్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ సాహిల్(21)ను ఈనెల 13న అరెస్టు చేసి మెదక్ కోర్టులో ప్రవేశపెట్టి.. అనంతరం రిమాండ్‌కు తరలించారు. రామంతాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సంబంధించి గేదెలు కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో 44వ జాతీయ రహదారిపై హంస ఫ్యామిలీ రెస్టారెంట్‌లోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించగా, మతిస్థిమితం లేని మహిళపై లైంగికదాడి ఘటన బయటపడింది. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ఇతర పోలీసులు పాల్గొన్నారు.

# సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో రాష్ట్రానికి సహకరించండి



హైదరాబాద్: సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు సహకరించాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తున్నాయనీ, ఇలాంటి తరుణంలో వాటి భద్రత కీలకంగా మారిందని గుర్తు చేశారు. 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం అత్యంత ప్రతిష్టా'త్మకంగా చేపట్టిన సెమీ కండక్టర్ మిషన్ పురోగతిపై ఆయన అభినందనలు తెలిపారు. వచ్చే నెల 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని శ్రీధర్‌బాబు ఆహ్వానించారు.

# యాదాద్రిలో ఘోర రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి

హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ %-% హైదరాబాద్ జాతీయ రహదారిపై భువనగిరి మున్సిపాలిటీ రాయగిరి సమీపంలో వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి వెనక నుండి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఓ మహిళ, చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

మృతులు మహబూబాబాద్ జిల్లా కేసముద్రంకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వరంగల్ నుండి హైదరాబాద్ వైపు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. పెట్రోల్ పంపులోకి వెళ్తున్న లారీని వెనుక నుండి కారు బలంగా ఢీకొట్టడంతో ప్రమాద సంభవించిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 2న హైదరాబాద్‌లో పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల జాతీయ సదస్సు



హైదరాబాద్: నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) ఫౌండర్ డైరెక్టర్ పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శత జయంతి సందర్భంగా ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో జాతీయ సదస్సు జరగనున్నది. ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, రేడియో డయాగ్నో సిస్ విభాగపు అధిపతి డాక్టర్ అనుకపూర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సదస్సుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలోని షేక్‌పేటలో గల క్రెస్ట్ ఆడిటోరియం లో ఒక రోజు రేడియాలజీ జాతీయ సదస్సును సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియో గ్రాఫర్స్ తెలంగాణ శాఖ, నిమ్స్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించను న్నారు. ఈ సదస్సులో దేశంలోని రేడియాలజీ విభాగపు వైద్యులు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు పాల్గొననున్నారు. సదస్సు లో ప్రముఖ డాక్టర్లు జె. జగన్ మోహన్ రెడ్డి, విజయానంద్ ఎచ్ కేల్కరి, రామకృష్ణ, రావూరి పవర్, పన్నీర్ సెల్వం, గడ్డం గంగాధర్, అర్జున్ మంజే గౌడ, సుజాత పట్నాయక్ వివిధ అంశాలపై ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. అంతే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి రేడియాలజీ విద్యార్థులు వేర్వేరు అంశాలలో పరిశోధన పత్రాలు సమర్పించను న్నారు. ఉత్తమ పరిశోధన పత్రానికి ప్రొఫెసర్ కాకర్ల ఉత్తమ శాస్త్రీయ పత్రం పేరిట నగదు బహుమతి, మెమెంటోతో సత్కరిస్తారు. ఈ సందర్భంగారేడియాలజీ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన రేడియోగ్రాఫర్‌కి డాక్టర్ కాకర్ల జీవన సాఫల్య అవార్డు బహూకరించ నున్నారు. ఈ సదస్సులో దాదాపు నాలుగు వందల మంది సాంకేతిక నిపుణులు, విద్యార్థులు పాల్గొనను న్నారు. ఈ సంవత్సరంఈ అవార్డును ముంబయి లోని టాటా మెమోరియల్ ఆస్పత్రి టెక్నికల్ ఆఫీసర్, మహారాష్ట్ర వైద్య అనుబంధ వృత్తి మండలి సభ్యులు, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ జాతీయ సమన్వయకర్త శంకర్ కె.భగత్‌కు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డులను గత 15 సంవత్సరాలుగా దేశంలో క్రమం తప్పకుండా ప్రదానం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ అకడమిక్ డైరెక్టర్, కార్యక్రమ చైర్‌పర్సన్ దామోదర నాయుడు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాట ఫలితమే పసుపుబోర్డు

- 2006 నుంచి దశలవారీగా పోరాటాలు
- 65 శాతం పంట నిజామాబాద్ మార్కెట్‌కు
- విదేశాలకు ఎగుమతి




ఆర్మూర్: పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ కేంద్రం తెలంగాణ రైతులకు తీపి కబురు అందించిందని ప్రచారం జరుగుతున్నా.. దీని కోసం ఎప్పట్నుంచో రైతుల పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే పసుపు బోర్డు అని రైతులు, రైతు సంఘాల నేతలు తెలిపారు. పసుపు బోర్డు కోసం ఆర్మూర్ రైతాంగం చేపట్టిన ఉద్యమం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. 2006లో పసుపు పంట ధర క్వింటాలకు రూ.1200 లోపే పలుకగా రైతులు ఎకరానికి రూ.25 వేల వరకు నష్టపోయారు. దీంతో నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రైతులంతా ఏకమై ఉద్యమబాట పట్టారు. 2007 ఫిబ్రవరి 6న పసుపు రైతులు జాతీయ రహదారులను దిగ్బంధించారు. 2008లో రైతులు 300 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. 2010లో శాశ్వత మద్దతు ధర కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఢిల్లీలో ధర్నా చేపట్టారు. 2011లో రాష్ట్ర ప్రభుత్వం 4 వేల మద్దతు ధర నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, కేంద్రం అదే ధరను మద్దతు ధరగా నిర్ణయించడంతో పెట్టుబడి కూడా తిరిగి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. పసుపు బోర్డు కోసం డిమాండ్లు అధికమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత కూడా గిట్టుబాటు ధర కోసం అన్నదాతలు ఆందోళనలు చేస్తూ వచ్చారు. 2019లో నిజామాబాద్ పార్లమెంటు స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన రైతులు, మరోవైపు ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోక్‌సభ నియోజకవర్గ బరిలోకి దిగేందుకు కూడా జిల్లా రైతులు సిద్ధమయ్యారు. నిజామాబాద్ ఎంపీ స్థానానికి నామినేషన్ల పరిశీలన ఉపసంహరణ తర్వాత 185 మంది అభ్యర్థులు బరిలో ఉండగా..అందులో 178 మంది రైతులే కావడం విశేషం. ఆ ఎన్నికల్లో జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ గెలిచినా ఇచ్చిన మాటను నెరవేర్చలేదు. ఇటీవల మళ్లీ ఎన్నికల్లో ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. ఈ క్రమంలో దశలవారీగా జరిగిన రైతాంగ పోరాటాలతో కేంద్ర ప్రభుత్వం స్పందించి జాతీయ పసుపు బోర్డును మంజూరు చేసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సంక్రాంతి పండుగ సందర్భంగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్, నిజామాబాద్ ఎంపీ అరవింద్ వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించారు.

# తుపాకులు విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్

- రెండు తుపాకులు, తపంచా,10 బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్న రాచకొండ పోలీసులు



సిటీ: సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో తుపాకులను విక్రయించేందుకు ప్రయత్నించిన నిందితుడిని భువనగిరి జోన్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రెండు తుపాకులు, తపంచా, 10 బుల్లెట్స్ (రౌండ్స్)తోపాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎస్‌వోటీ డీసీపీ రమణారెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన హరికృష్ణ యాదవ్ 2019లో తన తమ్ముడు మురళితో కలిసి ఉపాధి కోసమని బీబీనగర్‌కు వచ్చాడు. ఓ కంపెనీలో పనిచేశాడు. అయితే, వచ్చే వేతనం సరిపోకపోవడంతో తిరిగి 2022లో స్వగ్రామానికి వెళ్లిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో తుపాకులు విక్రయించి సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తుపాకులు విక్రయించే కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన సంపత్ యాదవ్‌ను కలిశాడు. అతని వద్ద తపంచా, కంట్రీమేడ్ తుపాకులు, బుల్లెట్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేశాడు. వాటిని గుట్టుచప్పుడు కాకుండా హైదరాబాద్‌కు తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ బృందం సభ్యులు జవహర్‌నగర్ పోలీసులతో కలిసి హరికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న సంపత్ యాదవ్ కోసం గాలిస్తున్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ ఎన్.నర్సింహారెడ్డి, ఏసీపీ వి.శ్రీకాంత్ గౌడ్, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, ఎస్.సైదయ్య, బి.పరమేశ్వర్, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-కుబేర్ పెండింగ్ బిల్లులు చెల్లించండి

- సీఎంకు ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి లేఖ



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలోని ఈ-కుబేర్ పెండింగ్ బిల్లుల్ని తక్షణం చెల్లించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డికి లేఖ రాసారు. ఈ-కుబేర్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వంటివి అనేకం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవు, సెలవు జీతం, సప్లిమెంటరీ జీతం బిల్లులు, డిఏ బకాయిలు వంటివి పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈ-కుబేర్ బకాయిలు వారసత్వంగా వచ్చాయనే విషయం తెలుసనీ, అయినా జేఏసీతో చర్చల సందర్భంగా 2024 డిసెంబర్ 31లోపు చెల్లిస్తామని తమరు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే ఉద్యోగులు, ఉపాధ్యాయుల రిటైర్‌మెంట్ వయోపరిమితిని పెంచవద్దని విజ్ఞప్తి చేశారు. జీవన ప్రమాణాలు, నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

# బస్తీ దవాఖానాల్లో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి



కంఠేశ్వర్ : బస్తి దావకానాల్లో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని నిజామాబాద్ జిల్లా వైద్యశాఖ అధికారిని రాజశ్రీ తెలిపారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ పట్టణంలోని ఖానాపూర్, నాగారం బస్తీదావఖానా లను ఆకస్మికంగా తనిఖీ చేసి వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని , ఇతర వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ.. ప్రతి ఆశ కార్యకర్త డ్యూ లిస్టును మెయింటైన్ చేస్తూ ఒకరోజు ముందే టీకాలు ఎవరికి ఇవ్వాలో వారిని బస్తి దావఖానాలకు వచ్చేలా చూడాలన్నారు. వ్యాక్సిన్ క్యారియర్ ఐస్ ప్యాక్సులో కూలి%శీ%గ్ ఉండేలా చూడాలన్నారు. బస్తీ దావకానాల్లో మరియు ఆరోగ్య కేంద్రాల్లో శుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు. ముఖ్యంగా సమయపాలన పాటిస్తూ ,ప్రతిరోజు ఓపిని చూడాలని, లీవ్స్ రిజిస్టర్ మైంటైన్ చేస్తూ, లీవ్స్ ను డిప్యూటీ డిఎంహెచ్వోల అనుమతి తీసుకోవాలని, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు వారి స్థానంలో ఇతరులను వారికి బదులు నియమించాలని కోరారు. ఖానాపూర్ బస్తి దావకాన స్థానిక మొదక్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి, నాగారం బస్తీ దావకాన వారు స్థానిక పట్టణా ఆరోగ్య కేంద్రం సీతారాం నగర్ కాలనీ నుండి సరిపడా మందులను తీసుకొవలన్నారు. రికార్డులు మెయింటైన్ చేయాలనీ, క్షేత్రస్థాయిలో గృహ సందర్శన చేసి వ్యాధిగ్రస్తులను బస్తీ దావకానకు తరలించేలా ఆశాలు, ఏఎన్ఎం లు చూడాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు , ఏఎన్ఎం లు, ఆశాలు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ సౌకర్యాల కోసం విదేశాల్లో అధ్యయనం

హైదరాబాద్: రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగా విధివిధానాల ఖరారు, యూనివర్సిటీలో మౌలిక సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి నేతృత్వంలో బృందం ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బేన్ క్వీన్‌ల్యాండ్స్‌లో పర్యటించింది. ఈ బృందంలో ఐఏఎస్ అధికారి జయేష్‌రంజన్, ఐఎఫ్ఎస్ అధికారి సోని బాలాదేవి కూడా ఉన్నారు. ఈ బృందం క్వీన్‌ల్యాండ్‌లోని ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సెంటర్‌లో పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యింది. అక్కడి ప్రభుత్వ లక్ష్యాలు, క్రీడలకు ఇస్తున్న ప్రధాన్యతలు, క్రీడాకారులకు ఇచ్చే శిక్షణ, పెట్టుబడులు సహా పలు అంశాలపై వారు చర్చించారు. అక్కడి గ్రిఫ్త్ యూనివర్సిటీలోని నాథన్ క్యాంపస్‌ను సందర్శించారు. ఒలింపిక్ మెడల్స్ సాధనకోసం వారు చేసిన కృషిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెయింట్ లూసియా క్యాంపస్‌ను సందర్శించారు. అక్కడి యూనివర్సిటీల్లో ప్రధానంగా స్పోర్ట్స్ సైన్స్‌పై దృష్టి పెట్టడాన్ని జితేందర్‌రెడ్డి బృందం పరిశీలించింది. ఈ విభాగంలో వారు చేస్తున్న పరిశోధనా సౌకర్యాలు, లక్ష్యాలు, నిర్వహణ, శిక్షణ తదితర అంశాలన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.

# నీటి లెక్కలు తేల్చండి..

- రాష్ట్రానికి నీటి కేటాయింపులపై కేడబ్ల్యూడీటీ-2లో బలమైన వాదనలు చేయాలి
- సెక్షన్-3 పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో కేంద్రం, ఏపీకి లేఖలు
- పోలవరం ముంపుపై అధ్యయనం: నీటి పారుదల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: తెలంగాణకు అంతరాష్ట్ర నదీజలాల వివాద చట్టం (ఐఎస్‌ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కష్ణాజలాల వివాదాల ట్రిబ్యునల్-ఐఐ (కేడబ్ల్యూడీటీ-2) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం(ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాలని సూచించిందని సీఎం గుర్తుచేశారు. కేడబ్ల్యూడీటీ-2 ప్రకారం తదుపరి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా, అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు గోదావరి, కష్ణానది యాజమాన్య బోర్డులకు తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతోపాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు భద్రాచలం ముంపు విషయమై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

# సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించాలి

- సాగు చేయు భూములకే రైతు భరోసా..
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..




సూర్యాపేట కలెక్టరేట్ : సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పర్యాటనలలో గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయంలో నేటి నుంచి గ్రామాల వారీగా జరిగే క్షేత్ర స్థాయి పర్యటనల వివరాలను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ జనవరి 16 నుండి 20 వరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సర్వే నెంబర్ ప్రకారం సాగు చేయని భూములను గుర్తించాలన్నారు. సాగు చేయని భూములలో రాళ్లు, గుట్టలు ను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, పట్టణం లోని లే అవుట్ లు, నాలా గా మార్చిన భూములను,ఇండస్ట్రీ లకి సంబందించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ ద్వారా సేకరించాలని సూచించారు. సాగు చేయని భూముల వివరాలను జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో తెలియపర్చి వారిని రైతు భరోసా పథకం కు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. తదుపరి సాగు చేసే ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12,000 రూపాయలను రైతు భరోసా పథకం క్రింద ప్రభుత్వం అందెజెస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి , డిప్యూటీ తహసీల్దార్ సుక్మిద్దీన్, మండల వ్యవసాయ అధికారి సందీప్, సర్వేయర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ ఎక్కి వృద్ధుడి హల్ చల్..



హైదరాబాద్: కౌలు డబ్బుల విషయంలో తనకు న్యాయం చేయాలని ఓ రైతు సెల్ టవర్ ఎక్కిన ఉదంతం నిజాంపేట మండల కేంద్రంలో జరిగింది. నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన బొమ్మ చిన్న నారాయణ అనే వృద్ధుడు నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పొలం కౌలుకు చేస్తున్నట్లు తెలిపాడు. చేసిన కౌలు డబ్బులు భూ యజమాని శ్రీనివాస్ రెడ్డి ఇవ్వడం లేదని ఆరోపించారు. దీంతో మనస్తాపానికి గురైన నారాయణ ఆవేదనతో సెల్ టవర్ ఎక్కి తన ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, సిబ్బందితో కలిసి వృద్ధుడిని సంజాయించి కిందికి దింపారు.

# టీమిండియా కొత్త బ్యాటింగ్ కోచ్ గా సితాంశు కోటక్!

**ఇటీవల టీమిండియాకు వరుస ఓటములు**

**న్యూజిలాండ్ చేతిలో వైట్ వాష్... ఆసీస్ చేతిలోనూ పరాజయం**

**కోచింగ్ స్టాఫ్ ప్రక్షాళనపై దృష్టిసారించిన బీసీసీఐ**




ఇటీవల న్యూజిలాండ్ చేతిలో సొంతగడ్డపై వైట్ వాష్... ఆస్ట్రేలియాతో సిరీస్ లోనూ ఘోర ఓటమి... ఇదీ టీమిండియా ప్రస్తుత పరిస్థితి. ఈ నేపథ్యంలో, టీమిండియా కోచింగ్ సిబ్బందిలో ప్రక్షాళనపై బీసీసీఐ దృష్టి సారించింది. జట్టు బ్యాటింగ్ కోచ్ ను మార్చాలని బోర్డు నిర్ణయించింది. టీమిండియా కొత్త బ్యాటింగ్ కోచ్ గా సితాంశు కోటక్ పేరును ఖరారు చేసినట్టు తెలుస్తోంది.

సితాంశు కోటక్ ప్రస్తుతం ఇండియా-ఏ జట్టు హెడ్ కోచ్ గా వ్యహరిస్తున్నాడు. 2023లో జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో ఐర్లాండ్ లో టీ20 సిరీస్ ఆడిన టీమిండియాకు కోటక్ హెడ్ కోచ్ గా వ్యవహరించాడు.

52 ఏళ్ల సితాంశు కోటక్ దేశవాళీ క్రికెట్లో ఘనమైన చరిత్రను కలిగి ఉన్నాడు. కోటక్ గతంలో సౌరాష్ట్ర రంజీ సారథిగా వ్యవహరించాడు. 1992 నుంచి 2013 వరకు దేశవాళీ క్రికెట్ ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 130 ఇన్నింగ్స్ లలో 41.76తో 8,061 పరుగులు చేశాడు. అందులో 15 సెంచరీలు, 55 అర్ధసెంచరీలు ఉన్నాయి.

దేశవాళీ క్రికెట్ కు వీడ్కోలు పలికాక... సితాంశు కోటక్ కోచింగ్ వైపు మళ్లాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో బ్యాటింగ్ కోచ్ గానూ పనిచేశాడు. గత నాలుగేళ్లగా ఇండియా-ఏ టీమ్ పర్యటనలకు బ్యాటింగ్ కోచ్ గా సేవలందిస్తున్నాడు. 2017 ఐపీఎల్ సీజన్ లో గుజరాత్ లయన్స్ జట్టుకు అసిస్టెంట్ కోచ్ గా పనిచేశాడు. ప్రస్తుతం టీమిండియాకు బ్యాటింగ్ కోచ్ లేదు. గౌతమ్ గంభీర్ చీఫ్ కోచ్ కాగా... మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్ గా వ్యవహరిస్తున్నాడు. ర్యాన్ టెన్ డస్కాటే అసిస్టెంట్ కోచ్ గా, టి.దిలీప్ ఫీల్డింగ్ కోచ్ గా వ్యవహరిస్తున్నారు.

బ్యాటింగ్ కోచ్ రేసులో కేపీ...!

ఇంగ్లండ్ లెజెండ్ కెవిన్ పీటర్సన్ (కేపీ) కూడా టీమిండియా బ్యాటింగ్ కోచ్ రేసులో ఉన్నట్టు సమాచారం. తనకు టీమిండియా బ్యాటింగ్ కోచ్ గా రావాలని ఉందని కేపీ ఇటీవలే ప్రకటించాడు. టెస్టు క్రికెట్ లో సైతం దూకుడుగా ఆడతాడని పీటర్సన్ కు పేరుంది. దక్షిణాఫ్రికా జాతీయుడైన కెవిన్ పీటర్సన్ 104 టెస్టుల్లో 8,181 పరుగులు చేశాడు. సగటు 47.28 కాగా... 23 సెంచరీలు అతడి ఖాతాలో ఉన్నాయి.

# పీవీ సింధు శుభారంభం..!



భారత స్టార్ షట్లర్ పీవీ సింధు వివాహం తర్వాత తన ఆటను ఘనంగా ప్రారంభించింది. సొంతగడ్డపై జరుగుతున్న ఇండియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ 750 టోర్నీలో పీవీ సింధు శుభారంభం చేసింది. సాధికారిక ప్రదర్శనతో దుమ్మురేపింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు 21-14, 22-20తో యున్ సుంగ్(చైనీస్ తైపీ)పై విజయం సాధించింది.

51 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు ఆధిపత్యం చెలాయించింది. తొలి రౌండ్‌ను అలవోకగా సొంతం చేసుకుంది. అయితే రెండో రౌండ్‌లో ప్రత్యర్థి నుంచి సింధుకు గట్టి పోటీ ఎదురైంది. ఓదశలో స్కోర్లు సమం కాగా.. సింధు తన అనుభవంతో గేమ్ పాయింట్ సొంతం చేసుకొని విజయ లాంఛనాన్ని పూర్తి చేసింది. ఈ గెలుపుతో ప్రిక్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. ఈ రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు ప్రారంభమయ్యే ప్రిక్వార్టర్స్‌లో జపాన్ ప్లేయర్ మనమి సూజుతో సింధు తలపడనుంది.

మరో మ్యాచ్‌లో అనుపమ ఉపాధ్యాయ 21-17, 21-18తో రక్షితశ్రీపై గెలిచింది. ఆకర్షి కశ్యప్ 17-21, 13-21తో థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పావీ, మాళవిక బాన్సోద్ 22-20, 16-21, 11-21 తేడాతో యూ హాన్(చైనా) చేతిలో ఓటమిపాలయ్యారు.

ప్రణయ్‌కు చుక్కెదురు..

పురుషుల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ హెచ్ ఎస్ ప్రణయ్‌తో పాటు ప్రియాన్ష్ రజావత్‌కు చుక్కెదురైంది. బుధవారమే జరిగిన తొలి రౌండ్‌లోనే ప్రణయ్ 21-16, 18-21, 12-21 తేడాతో లీ యాంగ్(చైనీస్ తైపీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. ప్రియన్ష్ 16-21, 22-20, 13-21 తేడాతో జపాన్‌కు చెందిన కొడయ్ నరవొక చేతిలో ఓడి ఇంటిదారిపట్టాడు. కిరణ్ జార్జ్ 21-19, 14-21, 27-25 తేడాతో యుషి తనక(జపాన్)ను ఓడించి ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించాడు.

సాత్విక్-చిరాగ్ శుభారంభం..

పురుషుల డబుల్స్‌లో భారత స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి శుభారంభం చేసింది. తొలి రౌండ్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ 23-21, 19-21, 21-16 తేడాతో మలేషియా ద్వయం వీ చాంగ్-కాయ్ వున్ జంటపై గెలుపొందింది. పృథ్వీ రాయ్-సాయి ప్రతీక్ జోడీ 19-21, 16-21 తేడాతో జపాన్ ద్వయం మిత్సుహాషి-ఒకముర చేతిలో ఓటమిపాలైంది.

మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో శుభారంభం చేసింది. అశ్విని-తనీషా జోడీ 21-11, 21-12 తేడాతో భారత్‌కే చెందిన కావ్య గుప్తా-రాధిక శర్మపై గెలుపొందింది. ఐదో సీడ్ గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ జోడీకి మాత్రం చుక్కెదురైంది. గాయత్రి-ట్రీసా 21-23, 19-21 తేడాతో జపాన్ ద్వయం అరిసా-అయాకో చేతిలో ఓటమిపాలైంది.

# నా వల్లే ప్రాబ్లమ్ అయితే ఎళ్లిపోతా: రోహిత్ శర్మ




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన భవితవ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ..

కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్.. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గానూ తడబడుతున్నాడు.

శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో పాటు సొంతగడ్డపై ఎన్నడూ లేని విధంగా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ అవ్వడం.. ఆసీస్ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-3తో చేజార్చుకోవడంతో రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చివరి 8 టెస్ట్‌ల్లో టీమిండియాకు కావాల్సిన మూడు విజయాలను రోహిత్ అందించలేకపోయాడు. దాంతో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కించుకోలేకపోయింది.

పేలవ బ్యాటింగ్‌తో ఆసీస్‌తో చివరి టెస్ట్‌కు రోహిత్ శర్మనే స్వయంగా తప్పుకున్నాడు. తుది జట్టు నుంచి తప్పుకున్న టీమిండియా కెప్టెన్‌గానూ రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. పేలవ బ్యాటింగ్, చెత్త కెప్టెన్సీ నేపథ్యంలో రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. జట్టు నుంచి తప్పుకొని కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా పేలవ ప్రదర్శనపై ఇటీవలే బీసీసీఐ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. జట్టు పేలవ ప్రదర్శనతో పాటు సిరీస్ మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడం వంటి విషయాలపై బీసీసీఐ వివరణ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సమావేశానికి సంబంధించిన వివరాలు ఇప్పటి వరకు అధికారికంగా బయటకు రాలేదు. కానీ అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో కఠిన ఆంక్షలు అమలు చేయాలని గౌతమ్ గంభీర్ బీసీసీఐకి సూచించనట్లు వార్తలు వచ్చాయి. విదేశీ పర్యటనల్లో కుటుంబ సభ్యులను ఎక్కువ రోజులు అనుమతించకూడదని, యో యో టెస్ట్‌ను మళ్లీ నిర్వహించాలని గంభీర్.. బీసీసీఐని కోరినట్లు.. అందుకు బోర్డు అంగీకరించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది.

మరోవైపు రోహిత్ శర్మ.. ఫ్యూచర్ కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐకి సూచించినట్లు సమాచారం. తన వల్లే జట్టుకు సమస్యలు ఏర్పడితే.. తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నానని కూడా రోహిత్ బోర్డుకు తెలియజేసినట్లు ప్రచారం జరుగుతోంది.

అలా కాకుండా మరో కెప్టెన్‌ను సిద్ధం చేసే వరకు కూడా జట్టులో కొనసాగేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రోహిత్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అనంతరం సీనియర్ ఆటగాళ్ల భవితవ్యంపై క్లారిటీ రానుంది. ఈ టోర్నీ మెరుగ్గా రాణిస్తే సీనియర్ ఆటగాళ్లు జట్టులో కొనసాగుతారు. అలా కాకుండా పేలవ ప్రదర్శన కనబరిస్తే మాత్రం బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది.

# ఒలింపిక్స్ విజేతకు షాక్.. అల్కరాజ్, సబలెంక ముందంజ!



ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ జోరు కొనసాగుతోంది. టైటిల్ ఫేవరేట్లలో ఒకడైన అల్కరాజ్ మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. బుధవారం జరిగిన సెకండ్ రౌండ్‌లో అల్కరాజ్ 6-0, 6-1, 6-4 తేడాతో జపాన్ ప్లేయర్ నిషియోకాను ఓడించాడు.అల్కరాజ్ ఆధిపత్యం ముందు నిషియోకా తేలిపోయాడు. మూడో సెట్‌లో కాస్త పోటీ ఇచ్చినా.. అల్కరాజ్ జోరు ముందు నిలవలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ 14 ఏస్‌లు, 36 విన్నర్లు కొట్టాడు. మరో హాట్ ఫేవరేట్ ప్లేయర్, సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ కూడా మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. ఏడో సీడ్ జకోవిచ్ మరోసారి ఓ సెట్‌ను కోల్పోయినా తర్వాతి సెట్లలో విజయం సాధించి ముందంజ వేసాడు. బుధవారమే జరిగిన రెండో రౌండ్‌లో జకోవిచ్ 6-1, 6-7(4), 6-3, 6-2 తేడాతో జైమీ ఫారియా(పోర్చుగల్)పై విజయం సాధించాడు. పదునైన సర్వీసులు చేసిన జకోవిచ్.. ఈ మ్యాచ్‌లో 14 ఏస్‌లతో పాటు 33 విన్నర్లు కొట్టాడు. ప్రత్యర్థి 6 డబుల్ ఫాల్ట్‌లు, 52 అనవసర తప్పిదాలు చేయడం జకోవిచ్‌కు కలిసొచ్చింది.

కెరీర్‌లో జకోవిచ్‌కు ఇది 430వ మ్యాచ్. దాంతో అత్యధిక గ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా అతను చరిత్ర సృష్టించాడు. మరో మ్యాచ్‌లో రెండో సీడ్ జ్వెరెవ్(జర్మనీ) 6-1, 6-4, 6-1 తేడాతో మార్టినెజ్(స్పెయిన్)ను ఓడించాడు.

చెక్ ఆటగాడు మెన్సిక్ 6-2, 3-6, 6-1, 6-4 తేడాతో నార్వే ప్లేయర్, ఆరో సీడ్ రూడ్‌ను ఓడించాడు. టామీ పాల్(అమెరికా) 6-7(3/7), 6-0,6-3,6-1 తేడాతో జపాన్ ప్లేయర్ నిషికోరిపై విజయం సాధించాడు.

ఒలింపిక్స్ విజేతకు షాక్..

పారిస్ ఒలింపిక్స్ 2024 మహిళల విజేతగా నిలిచిన చైనా స్టార్, ఐదో సీడ్ కిన్వెన్ జెంగ్‌కు బిగ్ షాక్ తగిలింది. జర్మనీకి చెందిన 36 ఏళ్ల లారా సిగెమండ్ 7-6(3), 6-3తో 22 ఏళ్ల జెంగ్‌ను చిత్తుచేసింది. మిగతా క్రీడాకారిణుల్లో టాప్ సీడ్ సబలెంక 6-3, 7-5తో బౌజాసపై, మూడో సీడ్ గాఫ్ 6-3, 7-5తో బురేజ్‌పై, ఏడో సీడ్ పెగులా 6-4, 6-2తో మెర్టెన్స్‌పై, మాజీ నెంబర్‌వన్ నవోమి ఒసాక 1-6, 6-1, 6-3తో ముచోవాపై గెలిచి మూడో రౌండ్‌కు అర్హత సాధించారు.

భారత్‌కు నిరాశ:

పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లు రోహన్ బోపన్న, యుకీ భాంబ్రీలు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. బుధవారం జరిగిన ఆరంభ రౌండ్లో బోపన్న-నికోలస్ ద్వయం 5-7, 6-7(5)తో మార్టినెజ్-మునార్ జోడీ చేతిలో ఓడింది. భాంబ్రీ-అల్బానో ఒలివెట్టి జోడీ 2-6, 6-7(7)తో ట్రిస్టన్-ఆడమ్ చేతిలో ఖంగుతిన్నది.

# ఆటగాళ్ల కుటుంబ సభ్యులపై ఆంక్షలు..

## కఠిన రూల్స్‌పై పట్టుబట్టిన గంభీర్!




టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో జట్టులో సమూల మార్పులు చేసేందుకు బీసీసీఐ శ్రీకారం చుట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఆటగాళ్ల క్రమశిక్షణరాహిత్యంపై హెడ్ కోచ్ గంభీర్ సీరియస్‌గా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.

కఠిన ఆంక్షలు అమలు చేయాలని గంభీర్ బోర్డుకు సూచించినట్లు సమాచారం. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా 1-3 తేడాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయిన విషయం తెలిసిందే.

కఠిన ఆంక్షలు..

ఈ పేలవ ప్రదర్శనపై ఇటీవలే బీసీసీఐ సమీక్ష సమావేశం నిర్వహించింది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు రోహిత్ శర్మ ఈ సమావేశానికి హాజరై ఓటమి గల కారణాలను వివరించారు. అయితే ఈ సందర్భంగా జట్టులో కఠిన నిబంధనలు అమలు చేయాలని గంభీర్.. బీసీసీఐకి సూచించినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఆటగాళ్ల కుటుంబ సభ్యుల విషయంలో ఆంక్షలు విధించాలని, వారితో గడిపే సమయానికి తగ్గించాలని గంభీర్ బోర్డును కోరినట్లు తెలుస్తోంది.

కుటుం సభ్యులకు నో ఛాన్స్..

'గత రివ్యూ మీటింగ్‌లో టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ గురించి గంభీర్ సుదీర్ఘంగా మాట్లాడాడు. ఆటగాళ్ల క్రమశిక్షణకు సంబంధించిన అంశాలను బోర్డు దృష్టికి తీసుకొచ్చాడు. అందుకే బీసీసీఐ కొవిడ్ ముందున్న రూల్స్‌ను మళ్లీ అమలు చేయాలని భావిస్తోంది. కుటుంబ సభ్యులను రెండు వారాల కంటే ఎక్కువ ఉండటానికి వీల్లేకుండా నిబంధనను ప్రవేశ పెట్టాలని చూస్తోంది. గంభీర్ ఈ విషయంలో పట్టుబట్టాడు. ఆటగాళ్లూ కూడా ఇందుకు అంగీకరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరో సీనియర్ ఆటగాడు మ్యాచ్‌ల ఫీజుల విషయంలోనూ ఓ సలహా ఇచ్చాడు. సిరీస్ ముగిసిన వెంటనే ఇవ్వకుండా ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా అందజేయాలని చెప్పాడు. ఎవరైతే దేశవాళీ, జాతీయ క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వరో వారిని పక్కన పెట్టాలని కూడా సూచించాడు.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపారు.

గ్రూపులుగా విడిపోవడం..

ఆస్ట్రేలియా పర్యటనలో ఆటగాళ్లు అంతా ఒకే ఒక్కసారి కలిసి డిన్నర్ చేశారు. ప్రతీ మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లు గ్రూప్‌లుగా మారి బయటకు వెళ్లిన ఫొటోలు, వీడియోలు వైరల్‌గా మారాయి. ఆటగాళ్లంతా విడి విడిగా ఉండటం కోచ్ గంభీర్‌కు నచ్చలేదని ప్రచారం జరుగుతోంది.

మళ్లీ యో-యో

విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్న సమయంలో టీమిండియాలో తప్పనిసరిగా యో-యో టెస్ట్ నిర్వహించేవారు. ఈ పరీక్షతోనే ప్లేయర్ల ఫిట్‌నెస్ లెవల్స్‌ను నిర్ధారించేవారు. ఈ టెస్ట్ విఫలమైన వారిని జట్టులోకి తీసుకునేవారు కాదు. అయితే, ఈ టెస్ట్‌ను అధిగమించడంలో ప్లేయర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే విమర్శలు రావడంతో బోర్డు ఈ టెస్ట్‌ను పక్కన పెట్టేసింది. టీమిండియా ప్రదర్శన దారుణంగా మారడం.. బుమ్రా, ఆకాశ్ దీప్ వంటి ఆటగాళ్లు సిరీస్ మధ్యలోనే గాయపడటంతో మళ్లీ యో యో టెస్ట్‌ను తీసుకురావాలని బోర్డు భావిస్తున్నట్లు సమాచారం.

# టీమిండియా కోసం నేను రెడీ: కెవిన్ పీటర్సన్



టీమిండియా బ్యాటింగ్ కోచ్ పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ తెలిపాడు. టీమిండియా వరుస వైఫల్యాల నేపథ్యంలో బ్యాటింగ్ కోచ్‌ను నియమించేందుకు బీసీసీఐ సిద్ధమైందని, అన్వేషణ కూడా ప్రారంభించిందని ఓ క్రికెట్ పీఆర్ చేసిన ట్వీట్‌కు కెవిన్ పీటర్సన్ బదులిచ్చాడు.

టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా పని చేసేందుకు తాను అందుబాటులో ఉంటానని పీటర్సన్ సమాధానమిచ్చారు. మరోవైపు టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌ను పెంచాలని బీసీసీఐ భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. బ్యాటింగ్‌కు స్పెషలిస్ట్ కోచ్‌ను నియమిస్తేనే టీమిండియా వరుస వైఫల్యాలకు బ్రేక్ పడుతుందనే ఆలోచనలో బోర్డు ఉన్నట్లు సమాచారం.

దేశవాళీ క్రికెట్ దిగ్గజాల్లోని ఒకరిని బ్యాటింగ్ కోచ్‌గా నియమిస్తారనే వార్తలు వస్తున్నాయి. దీనిపై బీసీసీఐ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ వ్యవహరిస్తుండగా.. బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్ పనిచేస్తున్నాడు. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్, అసిస్టెంట్ కోచ్‌లుగా అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డస్కాటేలు ఉన్నారు.

ఈ ఇద్దరే టీమిండియా బ్యాటింగ్ విభాగాన్ని నడిపిస్తున్నారు. విక్రమ్ సింగ్ రాథోడ్ అనంతరం స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్‌ను నియమించలేదు. మరోవైపు గంభీర్ పర్యవేక్షణలో టీమిండియాకు ఆశించిన ఫలితాలు దక్కడం లేదు. శ్రీలంక చేతిలో 28 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్ కోల్పోయిన భారత్.. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై తొలి సారి క్లీన్ స్వీప్ అయ్యింది. న్యూజిలాండ్ 3-0తో టీమిండియాను చిత్తు చేసింది.

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియా.. 1-3తో సిరీస్ కోల్పోయింది. చివరి 8 టెస్ట్‌ల్లో మూడు మ్యాచ్‌లు గెలవలేక డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను చేజార్చుకుంది. ఈ దారుణ పరాజయాలకు టీమిండియా బ్యాటింగ్ వైఫల్యమే ప్రధాన కారణం. ఈ క్రమంలోనే బ్యాటింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంపై బీసీసీఐ ఫోకస్ పెట్టింది. బ్యాటర్ల టెక్నికల్ సమస్యలను అధిగమించేందుకు స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్‌ను తీసుకోవాలనుకుంటుంది.

టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా పని చేసేందుకు కెవిన్ పీటర్సన్ ఆసక్తి చూపుతున్నాడు. కెవిన్ పీటర్సన్ తన కెరీర్‌లో 104 టెస్ట్‌ల్లో 8181 పరుగులు, 136 వన్డేల్లో 4440 పరుగులు, 37 టీ20ల్లో 1176 పరుగులు చేశాడు.

# క్వార్టర్స్ చేరిన భారత జట్లు!

ఖో ఖో ప్రపంచకప్ 2025లో భారత్ జోరు కొనసాగుతోంది. వరుస విజయాలతో పురుషులు, మహిళల జట్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించాయి. బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత పురుషుల జట్టు 70-38 తేడాతో పెరూను ఓడించింది.

గ్రూప్-ఏలో ఉన్న భారత పురుషుల జట్టుకు ఇది హ్యాట్రిక్ విజయం. భారత్ తరఫున ప్రతీక్, ఆదిత్య, శివారెడ్డి, సచిన్ సత్తా చాటారు.

పెరూతో జరిగిన మ్యాచ్‌లో భారత్ నాలుగు టర్న్‌ల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి టర్న్‌లో 36 పాయింట్స్ సొంతం చేసుకున్న భారత్.. తర్వాతి మూడు టర్న్‌ల్లో ఆధిపత్యం చెలాయించి 70 పాయింట్లతో విజయలాంఛనాన్ని పూర్తి చేసింది.

మరోవైపు భారత అమ్మాయిల జట్టు గ్రూప్-ఏ పోరులో 100-16 తేడాతో ఇరాన్‌ను చిత్తు చేసింది. భారత్ తరఫున అశ్విని, నిర్మల, ప్రియాంక, నస్రీన్ సత్తా చాటారు. ప్రియాంక 'బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'అవార్డను సొంతం చేసుకుంది. అంతకుముందు భారత మహిళల జట్టు తన తొలి మ్యాచ్‌లో 175-18 తేడాతో సౌత్ కొరియాను ఓడించిన విషయం తెలిసిందే.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**